ప్రజాశక్తి
గురువారం 9 అక్టోబర్ 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు





మలి విడత భూ సమీకరణపై ప్రతిష్టంభన

- నెలలు గడుస్తున్నా జిల్లా అధికారులకు అందని ఉత్తర్వులు
- రైతుల డిమాండ్లపైనా ఉన్నత స్థాయి చర్చ కరువు
- ప్లాట్ల అప్పగింతపైనా సందేహాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర రాజధాని అమరావతిలో రెండో విడత భూ సమీకరణపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. మలి విడత భూ సమీకరణకు విధి విధానాలు ఖరారు చేస్తూ జులై ఒకటిన ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో 2015లో మొదటి విడత భూములు అప్పగించిన రైతులకు అందించిన ప్యాకేజీని రెండో విడతలో కూడా కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా ఇంత వరకు ఈ అంశంపై కదలిక లేదు. ఈ ఉత్తర్వులు వెలువడి మూడు నెలలు దాటినా మలివిడత భూ సమీకరణపై జిల్లా అధికారులకు ఉత్తర్వులేమీ రాలేదు. ఈ నేపథ్యంలో 2015 నుంచి 2018 వరకు భూ సమీకరణలో భూములివ్వని వారి నుంచి భూ సేకరణ ద్వారా భూములు తీసుకునేందుకు ప్రభుత్వం జిల్లా అధికారులకు ఉత్తర్వులు ఇచ్చింది. సిఆర్‌డిఎ కోరిన మీదట జిల్లా కలెక్టర్ సంబంధిత భూములను సేకరించేందుకు చర్యలు చేపట్టాలని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తద్వారా మలి విడత భూములు ఇవ్వకపోతే మీ భూములను కూడా సేకరణ ద్వారా తీసుకుంటామని ప్రభుత్వం సంబంధిత రైతులకు పరోక్షంగా హెచ్చరికలు పంపినట్టు అయింది. అయితే అప్పటి భూముల ధరలకు ప్రస్తుత భూముల ధరలకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయని రైతులు వాదిస్తున్నారు.



రాజధాని ప్రాంతంలోని భూములు (ఫైల్)

2015లో రాజధానిలోని 29 గ్రామాల్లో భూముల ధరలు అతి తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు రాజధాని పరిసర గ్రామాలు, మండలాల్లో భారీగా ధరలు పెరిగాయని రైతులు చెబుతున్నారు. అందువల్ల ప్యాకేజి పెంచితేనే భూములు ఇస్తామని రైతులు ప్రజా ప్రతినిధులు, అధికారుల వద్ద తమ షరతులను ప్రస్తావిస్తున్నారు. కానీ రైతుల డిమాండ్లపై ఇంత వరకు ఉన్నత స్థాయిలో చర్చ జరగలేదు. అంతేగాక మొదటి విడత సమీకరణలో భూములిచ్చిన రైతులకు ఇంత వరకు రిటర్నబుల్‌ప్లాట్ల అప్పగింత పూర్తవ్వలేదని, అందువల్ల మలి విడత అంశంలో ఆచితూచి వ్యవహరించాలని ప్రభుత్వ వర్గాలు యోచిస్తున్నాయి. మొదటి విడత సమీకరణలో భూములిచ్చిన రైతులకు 71,484 రిటర్నబుల్ ప్లాట్లను ఎంపిక చేశారు. వీటిలో 61 వేల ప్లాట్లకు సంబంధిత రైతులకు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. ఇంకా 10 వేల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అంతేగాక 61 వేల మందికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తయినా భౌతికంగా ఎవరి ప్లాటు ఎక్కడ ఉంది అనేది ఇంకా చాలామందికి స్పష్టత రాలేదు. అభివృద్ధి చేసిన ప్లాట్ల అప్పగించే ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. మూడేళ్లలో అభివృద్ధి చేసిన ప్లాట్ల అప్పగించాల్సి ఉండగా దాదాపు పదేళ్లయినా ఇంత వరకు కొలిక్కిరాలేదు. మలివిడత ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతుల్లో అసంతృప్తి నెలకొంది. మొదటి విడతలోనే పదేళ్ల తీసుకుంటే తమకు ఎప్పటికి రిటర్నబుల్ ప్లాట్లు దక్కుతాయన్నదీ వారిలో సందేహాలు కలిగిస్తున్నాయి. దీంతో ఎంపిక చేసిన 24 గ్రామాల్లో మలి విడత భూ సమీకరణకు ఇంకా నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. ప్రధానంగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, అమరావతి రైల్వే లైను, స్పోర్ట్సు సిటీ, ఇతర ప్రాజెక్టుల కోసం ఇప్పటికే ఎంపిక చేసిన 24 గ్రామాల్లో గుర్తించిన భూములను సమీకరణకు కసరత్తు ప్రాథమికంగా పూర్తయింది. కానీ ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీకి ఇంకా పచ్చజెండా ఊపలేదు. మలివిడతలోనే ఈ మూడు ప్రాజెక్టులకు 14 వేల ఎకరాలను తీసకుంటారని తెలుస్తోంది. అయితే అధికారికంగా ప్రకటనలు రాలేదు.

ఎఎన్‌యు వీసీగా వెంకట సత్యనారాయణ రాజు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నూతన ఉపకులపతి (వైస్ ఛాన్సలర్-వీసీ)గా ప్రొఫెసర్ సమంతపూడి వెంకట సత్యనారాయణ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. సత్యనారాయణరాజు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఎంటమాలజీ విభాగం ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. వీసీగా సత్యనారాయణ రాజు మూడేళ్లపాటు కొనసాగనున్నారు. ఇప్పటి వరకూ ఇన్‌ఛార్జి వీసీగా వ్యవహరించిన ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావును ఆ విధుల నుంచి రిలీవ్ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులిచ్చారు. దీంతో వర్సిటీలో 14 నెలల ఇన్‌ఛార్జి పాలనకు తెరపడింది. వీసీ పోస్టు కోసం అనేక మంది స్థానిక, స్థానికేతర ప్రొఫెసర్లు ప్రయత్నించినా సత్యనారాయణ రాజుకు ఆ అవకాశం దక్కింది. నూతన వీసీ నియామకంతో వర్సిటీలోని పలు కీలకమైన ఇతర పదవుల్లోనూ మార్పులు జరుగుతాయని సమాచారం. ఈ మార్పుల్లో సామాజిక సమీకరణలకే ప్రాధాన్యం ఉంటుందని చర్చలు నడుస్తున్నాయి. ఆయా మార్పులపై వర్సిటీలో ఉత్కంఠ నెలకొంది.

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ రాజు 1962 జులై 10న జన్మించారు. 2017లో ఎన్విరాన్మెంటల్ కన్జర్వేషన్ అవార్డును, మహిమ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందుకున్నారు. 2018లో డాక్టర్ ఆనంద్ ప్రకాష్ అవార్డును, ఎమినెంట్ సైంటిస్ట్ అవార్డును, 2019లో అగ్రికల్చరీస్ట్ అచీవ్మెంట్ అవార్డులు పొందారు. 1990లో పిహెచ్‌డిని పూర్తి చేశారు. ఆయన బోధన పరిశోధన రంగాల్లో 30 ఏళ్లకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. ఆయన పరిశోధన పత్రాలు పలు జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. అనేక పుస్తకాలనూ రచించారు. దేశ, విదేశాల్లోని పలు సదస్సుల్లో ఉపన్యాసాలు చేశారు.

కందిపప్పు వ్యాపారులపై ఐటి దాడులు

మెయిన్‌లో

పిన్నెల్లి సోదరులకు నోటీసులు

జంట హత్యల కేసులో విచారణకు రావాలన్న పోలీసులు

- 8 లో

వైద్య కళాశాలలు ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలి

జెవివి రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

వార్త మెయిన్‌లో



విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయం

నూతన ఉపాధ్యాయులతో పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయానికి కొలమానమని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. డిఎస్సీలో భాగంగా ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు మండలం వివేకానంద డీఎడ్ కళాశాలలో 8 రోజులపాటు శిక్షణిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సాయం చేస్తూ చదువుకునే పేద పిల్లలకు, కార్పొరేట్ పాఠశాలల్లో చదివే పిల్లలకు వ్యత్యాసాలు ఉంటాయని చెప్పారు. ఉపాధ్యాయులు వీటిని గమనించాలని, ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లల నేపథ్యాన్ని గుర్తించి పాఠాలు బోధించాలని సూచించారు. విద్యార్థులను ప్రతిభ ఆధారంగా వారిని విభజించి వివిధ రకాల బోధనా పద్ధతులను అవలంబించడం ద్వారా అందరినీ ఉత్తీర్ణులను చేయాలని చెప్పారు. ఉపాధ్యాయులకు బోధనేతర విధులు తగ్గించారని, ఈ సౌలభ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డిఇఒ ఎల్.చంద్రకళ, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, ఎంఇఒ సయ్యద్ జఫ్రుల్లా, 182 మంది నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు

సిజెఐ దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి..

ప్రజాశక్తి-గుంటూరు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం నిరసన చేపట్టారు. కెవిపిఎస్ నగర అధ్యక్షులు లూథర్‌పాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాలు, దళిత, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జె.నవీన్‌ప్రకాష్ మాట్లాడుతూ ఈ దాడి ప్రజాస్వామ్యంపై దాడిగా చెప్పారు. సనాతన ధర్మం పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్న బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ మూకలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన తీర్పుపై అభిప్రాయం తెలిపే హక్కు ఉంటుందని, కానీ సర్వోన్నత న్యాయమూర్తిపై ఉన్మాదంతో దాడి చేయడం అత్యంత ప్రమాదకర ధోరణి అని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షణకు యువత ముందుకు రావాలన్నారు.

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి 2లో

భారీగా నకిలీ సిగరెట్‌ల స్వాధీనం

రూ.97 లక్షల సరుకు గుర్తింపు - గోదాము సీజ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో రూ.97 లక్షల విలువైన నకిలీ సిగరెట్లును కస్టమ్స్, ఎక్సైజ్ అధికారులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. స్థానిక అనపూర్ణ కాంప్లెక్స్‌లోని షాప్ నంబర్ 106లో సిగరెట్లను అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేశారు. గోదాములో భారీగా సిగరెట్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవడంతోపాటు గోదామును సీజ్ చేశారు. నకిలీ సిగరెట్లు ప్రముఖ బ్రాండ్ల పేర్లతో మార్కెట్‌లోకి వెళ్లేలా సిద్ధం చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు.





వెబ్‌సైట్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

'ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి' వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : అమరావతి జర్నలిస్టులు రూపొందించిన 'ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి' వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా అమరావతి ప్రెస్‌క్లబ్ కమిటీకి, జర్నలిస్టులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాజధాని ప్రాంతంలోని జర్నలిస్టులు అంతా కలిసి ప్రెస్ క్లబ్ ఆఫ్ అమరావతి ఏర్పాటు చేసుకోవడంతోపాటు నేడు వెబ్ సైట్‌ను రూపొందించుకోవడాన్ని ముఖ్యమంత్రి అభినందించారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, జర్నలిస్టులు ముఖ్యమంత్రిని కోరగా...ఆయన సానుకూలంగా స్పందించారు. రాజధానిలో మీడియా అవసరాలు తీర్చడానికి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అప్పాజీ, జనరల్ సెక్రటరీ సతీష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, ట్రెజరర్ కె.పూర్ణచంద్రరావు, జాయింట్ సెక్రటరీ మహేష్, కమిటీ సభ్యులు శ్యామ్ సుందర్, మల్లేశ్వరరావు, శ్రీనివాస్, కె.గాంధీబాబు, అనిల్ పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో సర్వీసు బ్లాక్ నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో సర్వీసు బ్లాక్ నిర్మాణం పురోగతిపై అధికారులతో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్-ఎస్‌వి.రమణ బుధవారం సమీక్షించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త తులసి రామచంద్రప్రభు అందించిన రూ.10 కోట్ల విరాళంతో చేపట్టిన నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు. సమీక్షలో తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగేష్‌చంద్ర, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం మహిళా గ్రీవెన్స్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : ఇక నుంచి తన కార్యాలయంలో ప్రతి మంగళవారం 'మహిళా గ్రీవెన్స్' కార్యక్రమం నిర్వహిస్తామని ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రకటించారు. టిడిపి మహిళా నాయకులతో బుధవారం సమావేశమైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్య ఉన్న మహిళలు ధైర్యంగా గ్రీవెన్స్‌కు రావాలని సూచించారు. కూటమి మహిళా నాయకులు తమ ప్రాంతాల్లోని మహిళల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

నేర నిర్ధారణలో జాగ్రత్తలపై పోలీసులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ అన్నారు. కేసుల్లో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం 'ఈగల్ టీం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ల రైటర్లు, డిసిఆర్‌బి విభాగ సిబ్బందికి ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్‌డిపిఎస్ చట్టం చట్టం సెక్షన్ 41, 42, 43 ప్రకారం నిర్దిష్ట సమాచారం లభించిన వెంటనే జనరల్ డెయిరీలో ఎంట్రీ చేసి, సంబంధిత ఉన్నతాధికారికి రాతపూర్వక సమాచారం ఇవ్వాలన్నారు. సీజ్, శాంప్లింగ్, సీజ్ చేసిన పదార్థాల లిస్ట్ నమోదు ప్రక్రియను సాక్షుల సమక్షంలో నిర్వహించాలని చెప్పారు. సీజ్ చేసిన వస్తువులను ఫోరెన్సిక్ లాబొరేటరీకి నిబంధనల ప్రకారం పరీక్ష కోసం పంపించాలన్నారు. సీజ్ చేసిన పదార్థాలకు సంబంధించిన అన్ని పత్రాలను పూర్తి చేసి, సంబంధిత న్యాయ మేజిస్ట్రేట్ సంతకం పొందిన తర్వాత మాత్రమే తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. సీజ్ చేసిన వస్తువులను నిర్ణీత గడువులోపల ధ్వంసం చేయాలన్నారు. దర్యాప్తు ప్రతి దశలో చట్టబద్ధ పత్రాలు, జనరల్ డెయిరీ ఎంట్రీలు, ఫొటోలు, వీడియో రికార్డింగులు, సాక్షుల వివరాలు మొదలగు అంశాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఎస్‌పి బి.వి. మధుసూదన్‌రావు, సిఐలు రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్, ఆర్‌ఎస్‌ఐ సునీల్ కుమార్ పాల్గొన్నారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న సెక్రెటరీ శ్రీనివాస్, తదితరులు

శారదానికేతనంలో అదనపు తరగతి గదులకు 11న శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక బ్రాడీపేటలోని శారదా నికేతనంలో ఈనెల 11న అదనపు తరగతి గదుల శంకుస్థాపన ఉంటుందని శారదా నికేతనం సెక్రెటరీ టి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో టి.శ్రీనివాస్, పూర్వ సెక్రెటరీ జి.శ్రీనివాసరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి, లయన్స్ పూర్వ గవర్నర్ నూతలపాటి వీరప్రకాష్, ప్రిన్సిపాల్ బి.కోటిరత్నం, హెచ్‌ఎం ఎన్.ఉషాకుమారి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకుస్థాపనకు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యే గల్లా మాధవి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఏపీఈడబ్ల్యూ ఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్‌తోపాటు, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్, పారిశ్రామిక వేత్తలు బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి, పోలిశెట్టి శ్రీహరి ప్రసాద్‌రావు, జాగర్లమూడి మురళీమోహన్, గ్రంధి కాంతారావులు పాల్గొంటారని తెలిపారు. 1920వ దశాబ్ధంలో మహిళా అక్షరాస్యత ఒక్క శాతం మాత్రమే ఉన్న సందర్భంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నవ లక్ష్మీనారాయణ, ఉన్నవ లక్ష్మీబాయమ్మ దంపతులు బాలికలకు ఉచితంగా విద్యను అందించడానికి భోజన, వసతితో కూడిన శారదానికేతనాన్ని స్థాపించినారని తెలిపారు. అంతటి చరిత్ర కలిగిన పాఠశాలలో నూతన తరగతుల నిర్మాణానికి కాంద్రు సింగారావు మెమోరియల్ కమిటీ ముందుకు వచ్చిందని తెలిపారు.

సిజెఐ దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)

వై.నేతాజీ మాట్లాడుతూ ఉన్మాదం పరాకాష్టకు చేరి ఇప్పుడు ప్రధాన న్యాయమూర్తిపైనే దాడి చేసేదాక చేరిందన్నారు. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ప్రశ్నార్థకంగా మార్చే చర్యని, దేశంలోని లౌకిక శక్తులన్నీ ఈ ఉన్మాదానికి వ్యతిరేకంగా ఏకమవ్వాలని కోరారు. నిరసనలో ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి, భీమ్‌సేన నాయకులు ఎన్.నీలాంబరం, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎస్.కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సమీర్, ఐద్వా నగర కార్యదర్శి కళ్యాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టిడ్కో గృహ నిర్మాణాలపై సమీక్ష

ప్రజాశక్తి - తెనాలి : వచ్చే ఏడాది జూన్ నాటికి టిడ్కో గృహ నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులకు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో టిడ్కో, గృహ నిర్మాణ శాఖ అధికార్లతో మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పల నాయుడు బుధవారం సమీక్షించారు. పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణంలో చేపట్టిన టిడ్కో గృహ నిర్మాణ సముదాయాలు, ప్రస్తుతం వాటి నిర్మాణ స్థితి, చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు.

ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

పట్టణంలో పారిశుధ్యం నిర్వహణపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సిబ్బందిని కమిషనర్ జె.రామఅప్పల నాయుడు ఆదేశించారు. శానిటరీ సెక్రటరీలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లతో కౌన్సిల్ హాలులో బుధవారం సమావేశమైన కమిషనర్.. పారిశుధ్యం మెరుగుదల కోసం పట్టణంలో జరుగుతున్న పనులను తెలుసుకున్నారు. ఇంటింటి చెత్త సేకరణ, సైడ్ కాల్వల పూడికతీత, తరచుగా ఎదురయ్యే సమస్యలను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. సమీక్షల్లో సమావేశంలో మునిసిపల్ ఇంజినీర్ పి.శ్రీకాంత్, హౌసింగ్ ఈఈ వై.భాస్కర్, టిడ్కో డిఈఈ సేతుబాబు, మునిసిపల్ డిఇలు, హౌసింగ్ ఎఇలు, ఎంహెచ్‌ఒ ఏసుబాబు పాల్గొన్నారు.



వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో మాచవరం జెడ్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పొన్నూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో మండలంలోని మాచవరం జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. గతనెల 29న ఏలూరులో జరిగిన వెయిట్‌లిఫ్టింగ్ అండర్-14 విభాగంలో ఎస్.హర్షిని మూడవ స్థానం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం చాన్‌బాష తెలిపారు. ఇదిలా ఉండగా జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఆరుగురు బాలురు, ఆరుగురు బాలికలు పాల్గొన్నారని, సిహెచ్ కుషల్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఎంపికవగా మరో నలుగురు బాలికలు, ఇద్దరు బాలురు ద్వితీయ తతీయ స్థానాలలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. వీరిని పాఠశాలలో బుధవారం ప్రత్యేకంగా అభినందించారు.

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) : గురజాల వారి కోర్టు నందు
ఐ.పి. 27/2025

బిట్వీన్ :
నాళం అమర నాగేశ్వరరావు .... పిటీషనర్
వర్సెస్
సాయిబోయిన మోహనరావు, వగైరాలు ... రెస్పాండెంట్స్
టు :
1.Sayiboina Mohana Rao, S/o. Nasaraiah, Hindu, aged 40 years, private employee, R/o.Tallapalli village, Macherla-Mandal, Palnadu Dt.,
2.Borugarla Srinivasa Rao, S/o.Muthaiah, Hindu, aged 55 years, cultivation, R/o.Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
3.Sayiboina Srinivasa Rao, S/o.Nasaraiah, Hindu, aged 42 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
4.Porlu Rosaiah, S/o.Lingaiah, Hindu, aged 70 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
5.Budde Mangaiah, S/o.Lalaiah, Hindu, aged 55 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
6.Konda Chowdaiah, S/o.Dibbaiah, Hindu, aged 70 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
7.Mukka Ramanjaneyulu, S/o. Kotaiah, Hindu, aged 40 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.
8. Kurakula Mangaiah, S/o.Chennaiah, Hindu, aged 60 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
9.Kurakula Kondaiah, S/o.Mangaiah, aged 45 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
10.Nakka Eswaramma, W/o. Eeswaraiah, aged 35 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
11.Sagam Sivaiah, S/o. Narasaiah, Hindu, aged 49 years, veterinary Doctor, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt..
12.Sagam Musalaiah, S/o.Narasaiah, Hindu, aged 45 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
13.Konakanchi Srinivasa Rao, S/o.Kotaiah, Hindu, aged 49 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
14.Konda Chowdaiah, S/o.Mysaiah, Hindu, aged 45 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
15.Kanasani Yallaiah, S/o. Ramaiah, Hindu, aged 50 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
16.Katam Guravaiah, S/o.Pitchaiah, Hindu, aged 70 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
17.Pasam Yarraiah, S/o. Nagaiah, Hindu, aged 50 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
18.Ganneboina Venkateswarlu, S/o.Muthaiah, Hindu, aged 70 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
19.Dovanaboina Ramakrishna, S/o. Venkateswarlu, Hindu, aged 30 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
20.Mannemkunta Nagulu, W/o. Srinivasa Rao, Hindu, aged 30 years, employee, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
21.Konda Venkateswari, W/o. Chowdaiah, Hindu, aged 35 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
22.Muthineni Brahmaiah, S/o.Venkateswarlu, Hindu, aged 33 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
23.Muthineni Venkateswarlu, S/o. Venkaiah, Hindu, aged 60 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
24.Bokkala Satyam, S/o.Krishnaiah, Hindu, aged 55 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
25.Bittu Srinivasa Rao, S/o.Lingaiah, Hindu, aged 50 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
26.Chilla Pitchaiah, S/o. Lingaiah, Hindu, aged 65 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
27.Duddipalli Srinivasa Rao, S/o.Chowdaiah, Hindu, aged 40 years, Teacher, R/o.Mutukuru village, Durgi Mandal, Palnadu Dt.,
28.Veerla Kondalu, S/o.Ankallu, Hindu, aged 48 years, cultivation, R/o.Rayavaram village, Macherla Mandal, Palnadu Dt.,
29.Konda Guravaiah, S/o.Lingaiah, Hindu, aged 47 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
30.Pasam Yarraiah, S/o. Nagaiah, Hindu, aged 50 years, cultivation, R/o.Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
31.Konda Lingaiah, S/o.Akkulu, Hindu, aged 35 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
32.Putta Brahmaiah, S/o.Nagaiah, Hindu, aged 45 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
33.Saiboina Joji, S/o. Jakmaiah, aged 65 years, Retired RTC employee, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
34.Sampathi Saidarao, S/o. Venkateswarlu, Hindu, aged 40 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
35.Sampathi Sateesh, S/o.Venkateswarlu, Hindu, aged 30 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
36.Kurimeti Sugunamma, W/o.Dathatreya, Hindu, aged 70 years, housewife, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
37.Jupuri Siva Nagaraju, S/o.Rathaiah, Hindu, aged 40 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
38.Jakkula Hanumayamma, W/o. Kondalu, aged 40 years, employee in Primary Health center, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
39.Vistarakula Venkataravamma, W/o.Srinivasa Rao, Hindu, aged 48 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
40.Ganneboina Anji, S/o. Venkatewarlu, Hindu, aged 40 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
41.Kothamasu Markandeyulu, S/o. Venkateswarlu, Hindu, aged 60 years, business, R/o.Opp. Dental hospital, S.B.I. street, beside Ramatalkies, Macherla-Town and Mandal, Palnadu Dt.,
42.Chinni Sambasiva Rao, S/o.Saidaiah, Hindu, aged 68 years, business, R/o. old library street, Macherla-Town and Mandal, Palnadu Dt.,
43.Chunduri Krishna Rao, S/o.China Nasaraiah, Hindu, aged 48 years, business, R/o. beside Saibaba temple street, 13th ward, Junna Srinivasareddy street, Macherla-Town and Mandal, Palnadu Dt.,
44.Tondapu Nagaranjna, S/o.Seethaiah, Hindu, aged 63 years, business, R/0.13th ward, counciller Pola Srinivasarao street, Macherla-Town and Mandal, Palnadu Dt.,
45.Gunda Purnachandra Rao, S/o.Krishna Murthy, Hindu, aged 49 years, business, R/o. 13th ward, Gurazada Apparao street, Macherla-Town and Mandal, Palnadu Dt.,
46.Tedla Sateesh, S/o. Srinivasa Rao, Hindu, aged 40 years, employee, R/o. Opp. Hanumantharao(document writer) house, Macherla Town and Mandal, Palnadu Dt.,
47.Immidisetty Venkateswarlu, business, Hindu, aged 45 years, R/o. Mummidivaram village, Pullalacheruvu Mandal, Prakasham Dt.,
48.Medikonda Sivasai, S/o. Krishna Prasad, Hindu, aged 25 years, pvt. employee, R/o. Pullalacheruvu village and Mandal, Prakasham Dt.,
49.P.S.R Agencies, Rep. by its Prop.Pola Srinivasa Rao, near Saibaba Temple, 14th ward, Macherla-Town and Mandal, Palnadu Dt.,
50. Mallikharjuna Traders, Rep. by its Prop. Seelam Mallareddy, Main road, beside Sri Kodanda Ramalayam, Macherla-Town and Mandal, Palnadu Dt.,
51.Markfed Agro Service center, Rep. by its Prop. Maddi Srirama murthy, Main Road, Macherla-Town and Mandal, Palnadu Dt.,
52.Poluri Padmavathi, W/o. Narasimha Rao, Hindu, aged 55 years, business, R/o. beside Sagar Tea stall street, Macherla-Town and Mandal, Palnadu Dt.,
53.Poluri Narasimha Rao, S/o. Rama Teerdham, Hindu, aged 60 years, business, R/o. beside Sagar Tea stall street, Macherla-Town and Mandal, Palnadu Dt.,
54.Gunda Ravi Prasad, S/o. Subba Rao, Hindu, aged 49 years, business, Bhavani Vilas, Main road, Macherla-Town and Mandal, Palnadu Dt.,
55.Jatangula Rosamma, M/o. Konda Papamma, Hindu, aged 47 years, cultivation, R/o. Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
56.Poluri Venkateswarlu, S/o.China Guravaiah, Hindu, aged 50 years, business, R/o. Opp. Ramatalkies line, Macherla-Town and Mandal, Palnadu Dt.,
57.Perla Chowdamma, W. Srinivasa Rao, Hindu, aged 38 years, cultivation, R/o.Mutukuru village, Durgi Mandal, Palnadu Dt.,
58.Kanasani Yallaiah, S/o. Ramaiah, Hindu, aged 50 years, cultivation, R/o.Tallapalli village, Macherla Mandal, Palnadu Dt.,
59.Bhavanari Narasimha Rao, S/o.Nagabhushanam, Hindu, aged 60 years, R/o. Putta Bavi center,-Gurazala -Town and Mandal, Palnadu Dt.,
60. Yandra Siddaiah, S/o.Yallaiah, Hindu, aged 65 years, cultivation, R/o.Tallapalli village, Macherla-Mandal, Palnadu Dt.,
61.Jakkula Mattaiah, S/o. Yallamanda, Hindu, aged 47 years, cultivation, R/o.Tallapalli village, Macherla-Mandal, Palnadu Dt.,
62.Dosakayala China Kasaiah, S/o. Yallaiah, Hindu,aged 54 years, cultivation, R/o. Tallapalli village, Macherla-Mandal, Palnadu Dt.,
63.Teerdhala Rajyam, W/o.Anjaiah, Hindu, aged 60 years, cultivation, R/o. Tallapalli village, Macherla-Mandal, Palnadu Dt.,
64. Perla Bhaskar, S/o. Lingaiah, Hindu, aged 40 years, cultivation, R/o.Mutukuru village, Durgi Mandal, Palnadu Dt.,
65.Jinkala Srinivasa Rao, S/o.Venkateswarlu, Hindu, aged 40 years, cultivation, R/o. Tallapalli village, Macherla-Mandal, Palnadu Dt.,
66. The Official Receiver, Guntur

పై నంబరు ఐ.పి మీ అందరిపై దాఖలు చేయబడి పిటిషనర్‌ని ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుతూ పిటీషన్ వేయగా, శ్రీ కోర్టువారు రెస్పాండెంట్లు అయిన మీ అందరికి జనరల్ నోటీసుల నిమిత్తం ప్రకటన కొరకు ఆర్డరు వేసినందున ది.31-10-2025వ తేదీ ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని యెడల మీ పరోక్షమందు పై ఐ.పి తీర్మానించబడంనని తెలియజేయటమైనది.

వాయిదా తేదీ : 31-10-2025 ఇట్లు

నిమ్మల శ్యామలాదేవి, పిటిషనర్ తరుపు న్యాయవాది
గురజాల - 522415. సెల్ నెం : 8096993546

దాడి ఘటనపై కేసు

ప్రజాశక్తి - తెనాలి : యువకునిపై దాడి చేసిన ఘటనపై పోలీ సులు కేసు నమోదు చేశారు. స్థానిక గురవయ్య కాలనీకి చెందిన రమేష్‌కుమార్‌కు, అదే కాలనీకి చెందిన గోపాల్, అన్వేష్‌కు వినాయక చవితి సంద ర్భంగా ఘర్షణ జరిగింది. దీంతో గోపాల్, అన్వేష్ ఇద్దరు స్నేహితులతో కలిసి రమేష్ కుమా ర్‌పై బుధవారం దాడి చేశారు. చికిత్స పొందుతున్న క్షత గాత్రుని ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అద్దంకి

O.S. No: 114/2023

గొట్టిపాటి సుధారాణి ...... వాది

Vs

బెల్లంకొండ కోటేశ్వరి అలియాస్ విజయలక్ష్మి వగైరాలు ....ప్రతివాదులు

To

1) బెల్లంకొండ శరత్ S/o లేటు రవి (D2)
2) బెల్లంకొండ వినోద్ (D3)
Flat No:303. సాయి అపార్ట్ మెంట్స్, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా

ప్రకటన

పైన తెలిపిన దావాను, వాది మీపై దాఖలు చేసి శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన, తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున శ్రీకోర్టు వారు 29-10-2025న వాయిదా వేసియున్నారు. కనుక ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు కోర్టులో స్వయంగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరుపడి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షంలో దావాను నిర్ణయించగలరు.

వాయిదా తేది: 29-10-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

అద్దంకి
తేది:08-10-2025 ఇట్లు

పూనాటి రామయ్య B.A.,B. L
వాది తరపు అడ్వకేట్, అద్దంకి
సెల్. నెం: 9948478965

Suit Summons
IN THE COURT OF THE HON'BLE VI ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
OS No:986/ 2022

Between:
Syndicate Bank, Presently Canara Bank, Mangalagiri Road Branch, Guntur Dt.Rep.by it's Beanch Manager. ...Plaintiff
And
Smt Desu Venkata Lakshmi Mounika. .....Defendant

To.
Smt Desu Venkata Lakshmi Mounika, W/o.Venkata Naga Naveen Kumar, R/o. Door No.6-6-87/A, 6/5, Arundelpet, Guntur.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావా లో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది: 23-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:23-10-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్,
గుంటూరు.

మద్యం మత్తులో కారు డ్రైవర్ బీభత్సం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాత్రి అయితే చాలు.. పూటుగా మద్యం సేవించి మత్తులో ఊగుతూ పలు వాహనాల డ్రైవర్లు ర్యాష్ డ్రైవింగ్‌తో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. బుధవారం రాత్రి మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం బసవతారక నగర్ వద్ద మద్యం మత్తులో ఓ కారు డ్రైవర్ తన ర్యాష్ డ్రైవింగ్‌తో ఎదురుగా వచ్చిన మరో కారును ఢీకొ ట్టాడు. అయితే ఆ కారులో ఉన్న కుటుం బ సభ్యులు కావలి అత్యవసరంగా వెళ్లాల్సి ఉండటంతో వాగ్వివాదం అనంతరం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయ కుండా వెళ్లిపోయారు. మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవర్ కొద్ది దూరం వెళ్లిన తరువాత బసవతారక నగర్ కూడలి మలుపు వద్ద రోడ్డు పక్కనే నిలిపి ఉంచిన టిఫిన్ బండితో పాటు సైకిల్‌ను ఢీ కొట్ట డంతో పాటు పక్కనే ఉన్న చెట్టు, జనసేన పార్టీ దిమ్మెను ఢీ కొట్టాడు. ఈ ఘటనలో కారు డ్రైవర్‌కు గాయాలు కాగా స్థానిక యువకుడు హుటాహుటీన ఆసుపత్రికి తీసుకు వెళ్లాడు. కారులో డ్రైవర్‌తో సహా నలుగురు ఉన్నారని, అందరూ మద్యం మత్తు లో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కాగా బసవతారకనగర్ కూడలిలో రోడ్డు పక్కనే ఉన్న సిమెంటు బల్లపై స్థానికులు కొందరు రోజూ సాయంత్రం కూర్చుం టుంటారు. వర్షం రావడంతో అప్పటి వరకు అక్కడ కూర్చొని ఉన్న కొందరు తమ ఇళ్లకు వెళ్లిపోవడంతో ప్రాణనష్టం జరగలేదని స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. సమా చారం అందుకున్న మంగళగిరి రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానిక ప్రజలను వివరాలు అడిగి తెలుసుకుని కారును స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.





ప్రమాదానికి కారణమైన కారు

గ్యాస్ డెలిరీ బాయ్‌పై కుక్క దాడి



కుక్కకాటును చూపుతున్న షేక్ బాజీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్‌లో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్న షేక్ బాజీపై బుధవారం కుక్కదాడి చేసి గాయపరిచింది. గ్యాస్ ఏజెన్సీలో ప్రథ మ చికిత్స చేసిన అనంతరం స్థానిక పిహెచ్‌సిలో యాంటీ రాబిస్ వ్యాక్సిన్ చేయించారు. మం డల కేంద్రం దుగ్గిరాలలో కుక్కలు కోతుల బెడద ఎక్కువగా ఉన్నట్లు స్థానికులు ఆరోపి స్తున్నారు. వీధిన పోయిన వారిపై కుక్కలు దాడి చేస్తుండగా ఏ సమయంలో ఎటు నుండి కోతుల మంద వస్తుందో తెలియటం లేదని చెబుతున్నారు. కుక్కలు వీధుల్లో పోయే వారిపై దాడి చేస్తుండగా కోతులు ఇళ్లపై దాడి చేస్తున్నాయి. ఇళ్లలో దూరు తున్నా యి. వాటిని తరమడానికి ప్రయ త్నిస్తే మహిళలపైనా దాడి చేస్తు న్నాయి. అధికారులు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

గొర్రెల కాపరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మండలం రాయవరం జంక్షన్ సమీ పంలో బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గొర్రెలకాపరికి తీవ్ర గాయాలయ్యాయి. రెంటచింతల మండలం మల్లవరం గ్రామం నుండి గొర్రెల మందలు కొను గోలు చేసేందుకు ద్విచక్ర వాహనంపై మాచర్లకు వస్తున్న కటారి బాలయ్యను ఎదు రుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాల య్యాయి. చికిత్స నిమి త్తం 108 ద్వారా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తర లించి, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటకు తరలించారు. కేసు నమోదు చేశారు.

రైలు నుంచి జారిపడి మృతి

ప్రజాశక్తి - తెనాలి

తెనాలి విజయవాడ రైలు మార్గంలో పెదవడ్లపూడి స్టేషన్ సమీపంలో వ్యక్తి మృతి చెందిన ఘటనపై సమాచారం అందు కున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలిం చారు. మృతుని వయసు 35 సంవ త్సరాలు ఉంటుందని, ప్రమాద వశాత్తు రైలు నుంచి జారిపడి ఉంటాడని పోలీసులు భావి స్తున్నారు. మృతిని వద్ద ఒంగోలు రైల్వేస్టేషన్ లో మంగళవారం రాత్రి కొనుగోలు చేసిన ప్లాట్‌ఫామ్ టికెట్ లభిం చినట్లు చెప్పారు. కుడి చేతిపై వినోద్ పేరుతో పచ్చబొట్టు ఉందన్నారు. ఆనవాళ్లు గుర్తించిన వారు తెనాలి జిఆర్‌పి ఎస్ఐని 7207076614 నెంబరులో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Suit Summons
IN THE COURT OF THE HON'BLE IV ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No: 1021/ 2022

Between:
Syndicate Bank, Presently Canara Bank, Mangalagiri Road Branch, Guntur Dt.Rep.by it's Beanch Manager. ...Plaintiff
And
Bolisetty Venkateswara Rao & Another .....Defendants

To.
D-1: Bolisetty Venkateswara Rao, S/o. Late Nagendra Rao, R/o.Door No.9-11-53, Somuvari Street, Kothapet, Guntur.
D-2: Potturi Subbarayudu, S/o Siva Nageswara Rao, R/o .Door No.24-1/4, Khajipet, Kolakaluru Post and Mandal, Guntur District.

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావా లో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది : 15-10-2025కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొన గలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:15-10-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

Suit Summons
IN THE COURT OF THE HON'BLE I ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:994/ 2022

Between:
Syndicate Bank, Presently Canara Bank, Mangalagiri Road Branch, Guntur Dt.Rep.by it's Beanch Manager. ...Plaintiff
And
Smt Puli Kavitha & Another .....Defendants

To.
D-1: Smt Puli Kavitha, W/o.Suchandra Kumar, R/o.Door No.7-06-1117, 7/2, Vengalarao Nagar, near Maha Lakshmi Temple, Guntur

పై నెంబరు దావాలో వాది, బ్యాంకుకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావా లో 1వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:28-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:28-10-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

CHANGE OF SURNAME AND NAME

I, PATTAN KARIMULLAH KHAN, S/O. PATHAN AKBAR KHAN (Old Name), residing at D.No.14-4-85, Pothuru Vari Thota, 4th Line, Kothapeta, Guntur, Guntur District, Andhra Pradesh-522001. My Name has been changed to **PATHAN KARIMULLA KHAN, S/O. PATHAN AKBAR KHAN (New name)**. Here after my name is known as **PATHAN KARIMULLA KHAN, S/O. PATHAN AKBAR KHAN (New name).**

ప్రకటన

మా క్లయింటు ప్రకాశం జిల్లా, పుల్లలచెరువు మండలం, మర్రివేముల గ్రామ కాపురస్తుడు (లేటు) ఉదారపు వెంకటేశ్వర్లు గారి కుమారుడు నాగేశ్వరరావు, గారిచే సంజాయిషీ పొంది పత్రికా ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు తండ్రిగారైన ఉదారపు వెంకటేశ్వర్లు గారు, వినుకొండ మండలం, ఏనుగుపాలెం గ్రామ సర్వే.నెం.295/3లో య.0-28ట్లు ఖాళీ స్థలమును ది.01-03-2007న ఏటి పెద్ద నాగేశ్వరరావు గారి వద్దనుండి కొనుగోలు చేసి, వినుకొండ యస్.ఆర్.ఓ.లో ద.నెం. 1656/2007గా రిజిష్టరు చేయించుకున్నారు. ది.07/10/2025న నా క్లయింటు మర్రివేముల గ్రామము నుండి బొల్లాపల్లి గ్రామమునకు ద్విచక్ర వాహనముపై వచ్చి, ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ తీసుకొనుటకు చూడగా ఒరిజినల్ ద.నెం. 1656/2007 కనిపించలేదు. చుట్టుప్రక్కల ఎంత వెతికినను సదరు ఒరిజనల్ దస్తావేజు నెం. ద.నెం. 1656/2007 దొరకలేదు. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటుకు చెందిన ఒరిజినల్ దస్తావేజు ద.నెం.1656/2007 ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్కి అందజేయ వలసినదిగా కోరడమైనది.

స్థలం: వినుకొండ **కె.ఎస్.ఎం.వి. నాయుడు**
తేది: 08/10/2025 **న్యాయవాది**
లాయర్ స్ట్రీట్, కొత్తపేట,
వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
సెల్.నెం. 9949110064

ప్రకటన

మా క్లయింటు ప్రకాశం జిల్లా, పుల్లలచెరువు మండలం, మర్రివేముల గ్రామ కాపురస్తుడు గాజుల మన్నెయ్య గారి కుమారుడు ఏడుకొండలు, వయస్సు 46 సం.లు, గారిచే సంజాయిషీ పొంది పత్రికా ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు వినుకొండ మున్సిపల్ పరిధిలో సర్వే. నెం. **213-B**లో 242.0 చ.గ.లు ఖాళీ స్థలమును ది.24-01-2023న రావిళ్ళ శ్రీను గారి వద్దనుండి కొనుగోలు చేసి, వినుకొండ యస్.ఆర్.ఓ.లో ద.నెం. 1118/2023గా రిజిష్టరు చేయించుకున్నారు. ది.07/10/2025న నా క్లయింటు మర్రివేముల గ్రామము నుండి బొల్లాపల్లి గ్రామమునకు ద్విచక్ర వాహనముపై వచ్చి, ఒరిజినల్ మరియు లింక్ దస్తావేజులను జిరాక్స్ తీసుకొనుటకు చూడగా ఒరిజినల్ ద.నెం.1118/2023కి లింక్ దస్తావేజైన ద.నెం.2167/2019 కనిపించలేదు. చుట్టుప్రక్కల ఎంత వెతికినను సదరు ఒరిజనల్ లింక్ దస్తావేజు నెం. 2167/2019 దొరకలేదు. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటుకు చెందిన ఒరిజినల్ లింక్ దస్తావేజు నెం. 2167/2019 ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్కి అందజేయవలసినదిగా కోరడమైనది.

స్థలం: వినుకొండ **కె.ఎస్.ఎం.వి. నాయుడు**
తేది: 08/10/2025 **న్యాయవాది**
లాయర్ స్ట్రీట్, కొత్తపేట,
వినుకొండ టౌన్, పల్నాడు జిల్లా.
సెల్.నెం 9949110064

Suit Summons
IN THE COURT OF THE HON'BLE I ADDL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
OS No:1144/ 2021

Between:
Smt Kondaveeti Siva Kumari..... Plaintiff
And
Sri Vemu Rambabu. ..... Defendant
To,
Sri Vemu Rambabu, S/o. Rosaiah, R/o. Door No.7-19-160/82, 5/4, Mallikharjunapet, Guntur.

పై నెంబరు దావా లో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:27-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:27-10-2025

సి.నరేంద్రబాబు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు
ఇ.పి. 19/2025 ఓ.యస్. 90/2011

దావులూరి శ్రీనివాసరావు ... డిహెచ్ఆర్
వర్సెస్
ఏనుగుల ప్రసాదరావు (డైడ్) వగైరా .... జెడిఆర్స్

నోటీసు

To,
JDR No.2 : ఏనుగుల రేణుక దేవి, W/o Late ప్రసాదరావు
JDR No.3 : అనుమకొండ విజయదుర్గా, D/o Late ప్రసాదరావు
JDR No.4 : చెమిగని జ్యోతి నాగ ప్రియదర్శిని, D/o Late ప్రసాదరావు
JDR No.5 : ఏనుగుల పవన్‌కుమార్, S/o Late ప్రసాదరావు
హౌస్ నెం. 1-1-33/1, బరన్‌పేట, నరసరావుపేట.

పై నెంబరున డిహెచ్ఆర్ మీపై డిక్రీ బాకీ వసూలు నిమిత్తమై అమలు పిటీషన్ దాఖలు చేసి మీకు కోర్టు ద్వారా రిజిష్టరు పోస్టు ద్వారా మీకు నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ బుద్ధి పూర్వకంగా తీసుకోన ందున శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీకై ఉత్తర్వులు ఇచ్చినందున మీరు స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట ది. 29-10-2025న ఉదయం 10-30 గం.ల లగాయతు హాజరై అభ్యంతరములు తెలుపుకొనని యెడల శ్రీ కోర్టువారిచే పై నెంబరు అమలు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 29-10-2025 ఇట్లు

గొట్టిపాటి వెంకట సుబ్రహ్మణ్యం,
డిహెచ్ఆర్ అడ్వకేటు,
అరండల్‌పేట, నరసరావుపేట.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.975/2023

బిట్వీన్:
కందె లక్ష్మి నారాయణ .... వాది
మరియు
మున్నా అక్కయ్య ..... ప్రతివాది

టు,
మున్నా అక్కయ్య, తండ్రి.లింగయ్య, నివాసం. రెంటచింతల(గ్రామం & మం) గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా-522421

పై నెంబరు దావాను వాది,తనకు రావాల్సిన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:22-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:22-10-2025

గొరికపూడి అంకమ్మ రావు,
మంజూర్ అహ్మద్ షేక్,
వాది తరపు అడ్వకేట్స్,
4/19 బ్రాడీపేట, గుంటూరు.

GURAZALA NAGAR PANCHAYAT

E - Procurement Notice

Short Tender Notice No. : PAUDA/GZL/2025/JA, Dt.08-10-2025

1. PAUDA Funds No. of Works/ Value	05 No / Rs.17.40 lakhs
2.Bid Document Download Starting Date & Time	09-10-2025 at 11:30 AM
3.Bid Document Download End Date & Time	23-10-2025 at 04:00 PM
4.Bid Submission Closing Date & Time	23-10-2025 at 05:00 PM
5.Commercial Bid Opening Date & Time	23-10-2025 at 05:01 PM

E-Tender Website : http//tender.apeprocurement.gov.in/
E-Mail ID for clarifications / Communication npgurazala@gmail.com

Sd/- Y.V.L.Sivannarayana Rao, Commissioner,
Gurazala Nagar Panchayat: GURAZALA



సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

ఆరు గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి చేరిక కొనసాగుతుండటంతో బుధవారం 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఆరు గేట్లు 5 అడుగుల మేర ఎత్తి 48, 414 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 1,01,018 క్యూసెక్కులు వచ్చి చేరటంతో ఇక్కడ నుంచి మొత్తం ఔట్గో 1,01,018 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఇక్కడ నుంచి కుడికాలువకు 10,040, ఎడమకాలువకు 8,022, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,942, ఎస్ఎల్బీసీకి 600 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్థుతం సాగర్ జలాశయ నీటిమట్టం 589.70 అడుగులు కాగా ఇది 311.1486 టీఎంసీలకు సమానం.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

18న చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జనవిజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సంబరాలు ఈనెల 18వ తేదీ పాఠశాల స్థాయిలో నిర్వహించనున్నట్టు స్థానిక డివిజన్ ప్రధాన కార్యదర్శి బి. అజయ్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను బుధవారం రోటరీ హాలులో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది పాఠశాల స్థాయిలో చిలకలూరిపేట నియోజకవర్గంలో 7వేల మంది పాల్గొన్నారన్నారు. ఈ ఏడాది పెరిగే అవకాశం ఉందన్నారు. మొదటి స్థానంలో నిలిచిన వారికి మండల స్థాయిలో నవంబర్ 1వ తేదీన నిర్వహించే సంబరాల్లో బహుమతులు అందజేస్తారన్నారు. ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలో విడివిడిగా ఎంపిక వుంటుందన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో 8,9,10 విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొనవొచ్చని వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సహక రించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అజయ్ బాబు కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు ధూళిపాళ వెంకటావు, ప్రచురణల కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దార్ల బుజ్జిబాబు, సాహితీవేత్తలు డా. కందిమళ్ళ సాంబశివరావు, డాక్టర్ పీవీ సుబ్బారావు, డాక్టర్ చుక్క విన్సెంట్ పాల్ ఉన్నారు.

అధ్యాపక పోస్టులకు 14న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న గణితం-1, జువాలజీ-1 అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నయిమ్మును బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత పోస్టు కొరకు పోస్ట్ గ్రాడ్యుయేషన్లో 55 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, పీహెచ్ఎ, యుజీసీ నెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ఇంగ్లీషు మీడియంలో బోధన చేయగలిగి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు, aprdc.nagarjunasagar@gmail.com పీడీఎఫ్ పంపించాలని కోరారు. అభ్యర్థులు ఒర్జినల్ సర్టిఫెకెట్లతో ఈనెల 14వ తేది ఉదయం 10గంటలకు కళాశాలలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 8688169290 నెంబర్‌ని సంప్రదించాలన్నారు.

బొల్లాపల్లి మండలంలో సమస్యలపై కలెక్టర్ సమీక్ష



అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బొల్లాపల్లి మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం బొల్లాపల్లి మండల పర్యటనలో కలెక్టర్ ప్రజలతో ముఖాముఖి నిర్వహించి అర్జీలను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల మేరకు సంబంధిత అధికారులతో బొల్లాపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహింతచారు. మండలంలో తాగునీటి సమస్య, విద్యుత్ అంతరాయం, గుమ్మనంపాడు అగ్రహారం భూములు అంశం, ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష చేశారు. మండలంలో వేసవిలో నీటి సమస్య అధిగమించేందుకు భూగర్భం జల శాఖ, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా, మైనర్ ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయం చేసుకుని ప్రణాళిక రూపొందించాలన్నారు. వర్షపు నీటితో అన్ని చెరువులు నిండేలా రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పద్ధతులు అవలంబించాలన్నారు. మండలంలో విద్యుత్ కోతల సమస్యలు పరిష్క రించాలన్నారు. గుమ్మనంపాడు అగ్రహారం భూముల విషయంలో రెవెన్యూ, సర్వే అధికారులు సర్వే పూర్తి చేయాలన్నారు. మండలంలోని విఆర్‌ఓలు సమస్యలు పరిష్కరించాలే కానీ సష్టించకూడదని హితవు పలికారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన నిధులు, ప్రభుత్వం నుంచి అనుమతు లపై నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో తాను పర్యటిం చిన రెండవ మండలం బొల్లాపల్లి అనీ, వారం రోజుల్లో ఈ అంశాలపై తిరిగి సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పిడి సిద్ధలింగమూర్తి, ఆర్డీఓ రమణా కాంత్ రెడ్డి పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కలెక్టర్ కృతిక శుక్లా బుధవార బొల్లాపల్లి మండలంలో పర్యటించారు. ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేసిన కొబ్బరి తోట, ఫారం పాండ్లు వంటి పనులను పరిశీలించారు. రైతులు తోటలో అపరాలు, కూర గాయలు వంటి అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందాలన్నారు. ఫారం పాండ్ వద్ద కొబ్బరి మొక్కను నాటి, ఉపాధి కూలీల పనులలో పాలు పంచుకున్నారు. స్థానికంగా ఉన్న మైక్రో ఇరిగేషన్ ట్యాంకును అభివృద్ధి చేసి మరో 1000 ఎకరాలు అదనంగా సాగులోకి తీసుకురావాలన్నారు. సచివాలయం వద్ద ఇంకుడుగుంత, వర్మీ కంపోస్ట్ తయారీని పరిశీ లించారు. గ్రామసభ నిర్వహించి అర్జీలు స్వీకరించారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామంలోని సమస్యలపై అవగాహన కలిగి ఉండటమే గాక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బొల్లాపల్లి మండలంలో ఉద్యాన పంటలకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉత్సాహంగా మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండురోజుల పాటు జరగనున్న మండల స్థాయి ఆటల పోటీలు మొదటి రోజైన బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్రజాయింట్ సెక్రటరీ పి.నరసింహారెడ్డి, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఉన్నం పద్మావతి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడాస్ఫూర్తితో ఆడిక్రీడల్లో రాణించాలని అన్నారు. అనంతరం మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల క్రీడాకారులకు మొదటి రోజున కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, యోగా వంటి క్రీడలను నిర్వహించారు.ఆయా పాఠశాలలకు చెందిన క్రీడాకారుల మధ్య ఈ పోటీలు హోరా హోరీగా జరిగాయి. అండర్-14, అండర్ -17 విభా గాల్లో ఈ పోటీలు జరిగాయి. అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ పోటీలను ఆసక్తికరంగా తిలకించారు. మొదటిరోజున 225 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు సుభాని, వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఆయా పాఠశాలల వ్యాయామఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ప్రారంభమైన క్రీడాపోటీల్లో విద్యార్థులు

విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత ఉచిత శిక్షణ తరగతులు వినియోగించుకోవాలని మిలీనియం సాఫ్ట్‌వేర్ సోల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోచింగ్ సెంటర్ మేనేజర్ రాజు కోరారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వంచే ఉచిత కంప్యూటర్ శిక్షణ దరఖాస్తు చేసుకోవటానికి గురువారం చివరి రోజు అన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్‌లో ఉచిత భోజనం, ఉచిత వసతితో పాటుగా 100శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు. శిక్షణా తరగతులులో చేరాలనుకున్న వాళ్ళు పదవ తరగతి టిసి, తెల్ల రేషన్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్ట్‌పోర్టు సైజ్, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ శిక్షణ కేంద్రానికి తీసుకొని రావాలన్నారు. శిక్షణ అనతరం అభ్యర్థులకు రూ.2 వేలు నుండి రూ 3 వేల వరకు గవర్నమెంట్ స్కాలర్షిప్ లభిస్తుందన్నారు. మరిన్ని వివరాలకు చిలకలూరిపేట రోడ్డు, కేసానుపల్లి లోని సెంటర్ లేదా సెల్ నెం. 9666947527 సంప్రదించాలని కోరారు.

మినీవాటర్ ట్యాంకుకు రంగులేస్తే రూ.2లక్షలా?





సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్, కౌన్సిలర్లు

ప్రజాశక్తి - మాచర్ల

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మిని వాటర్ ట్యాంకుకు రంగులు పూసి రూ. 2లక్షలు బిల్లు పెట్టారని, ఇది ప్రజాధనం దుర్వినియోగం చేయటమేనని కౌన్సిలర్ గట్ల అరుణకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సామావేశం చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఏజెండాలోని 16 అంశాలను చర్చించి ఆమోదించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాధ్ర కార్యక్రమంలో భాగంగా గత నెలలో సిఎం చంద్ర బాబు మాచర్ల పర్యటన నేపథ్యంలో పట్టణంలోని యాదవుల బజార్ లో మినివాటర్ ట్యాంకుకు, గోడకు రంగులు వేసి, రూ. 2లక్షలు బిల్లు పెట్టారని, అంత ఖర్చు కాదని అధికారులను కౌన్సిలర్ అరుణకుమారి నిలదీశారు. తమకు సీఎం పర్యటనలో ప్రాధాన్యత ఇవ్వలేదని, సామాన్య ప్రజల్లా తాము కార్యక్రమంలో పాల్గొన్నామని పలువురు కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ సిఎం సభ ప్రత్యేక మైనదని, కొందరి అధికారులకు మాత్రమే అనుమతులు ఇచ్చారనీ, తానూ కలెక్టర్ ద్వారా పాల్గొన్నానని వివరించారు. రంగుల విషయమై రమేష్ అనే కాంట్రాక్టర్ ద్వారా పనులు చేయించామని, అందుకు తగ్గ బిల్లులున్నాయని చెప్పారు. కౌన్సిలర్ సుభానీ మాట్లాడుతూ గత ఎజెండాలో 31వార్డులలో వాటర్‌పైప్ లైన్లు, మరమ్మత్తులు నిమిత్తం రూ.5 లక్షలు పొందుపర్చారని, తిరిగి ప్రస్తుత ఎజెండాలో రూ.2 లక్షలు చైర్మన్ ర్యాటిఫై వివరణ కోరారు. ఈ విషయమై అధికారులకు, కౌన్సిలర్‌కు వాదోపవాదాలు జరిగాయి. కౌన్సిలర్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ పట్టణంలో కోతులు, ఆవులబెడద తీవ్రంగా ఉందని తక్షణమే అరికట్టాలని కోరారు. కౌన్సిలర్లు పోలా శ్రీనివాసరావు, ఎం.శ్రీని వాసరావు మాట్లాడుతూ గత, ప్రస్తుత సమావేశాల్లో ఎజెం డాలు చూస్తే అదనంగా రెండు అంశాలు మాత్రమే చేర్చారని, గత సమా వేశాన్ని ఎందుకు వాయిదా వేశారని ప్రశ్నించారు. కౌన్సిలర్లు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనలో తమకు ప్రాధాన్యం దక్కలేదని కౌన్సిలర్ల అసంతృప్తి

ఫ్లోరోసిస్‌పై అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పొగాకు సంబంధిత వస్తువులు, బ్లాక్ సాల్ట్, బ్లాక్ టీ వంటివి మితీమీరి ఉపయోగిస్తే ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడతారని గుంటూరు జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిజర్ కుమార్ అన్నారు. సత్తెనపల్లి మండలం కోలాకేటెడ్ ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కంకణాలపల్లిలో జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణపై బుధవారం డాక్టర్ గిరిధర్ గ్రామస్థాయిలో పని చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలులకు, మండల స్థాయి సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. కంకణాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 3,4,5 తరగతి పిల్లలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. నివారణలో భాగంగా రక్షిత తాగునీరు, కాల్షియం, విటమిన్ ఇ, విటమిన్ - సి అధికంగా ఉన్న పండ్లు , కూరగాయలు తీసుకోవాలన్నారు. డి.తిరుమలవేణి, ఆరోగ్య కార్యకర్తలు రమణమ్మ, మేరీ వరకుమారి, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కొచ్చర్ల జెడ్పీ పాఠభాలలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, చెస్, యోగ పోటీలను బుధవారం నిర్వహించినట్లు మండల కోఆర్డినేటర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.వీరాంజనేయులు తెలిపారు. ఈ పోటీలను పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, ఈపూరు సొసైటీ డైరెక్టర్ ఐ.కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన జట్లు డివిజన్ స్థాయి పోటీలలో పాల్గొంటారని వీరాంజనేయులు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు ఏసు రాజు గోపి పాల్గొన్నారు.

పంట నమోదు గడువు 25 వరకు పెంపు

ప్రజాశక్తి - అచ్చంపేట

రైతులు పట్టణ నమోదు గడువు ఈనెల 25తేదీ లోపు నమోదు చేసుకోవాలంటూ మండల వ్యవసాయాధికారి పి.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అచ్చంపేట మండలంలోని 22 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం ఉండగా 19,250 ఎకరాలలో పత్తి 11,350 ఎకరాలు, మిరప 5,500, వరి 850, మొక్కజొన్న 600ఎకరాలు మినుము, కంది, ఇతర పంలడ్ల తోటలు మిగతా విస్తీర్ణంలో పంటలు సాగు చేశారన్నారు.సంబంధిత విఆర్ఓ లేదా రైతు సేవ కేంద్రంలో సంప్రదిస్తేకౌలు దారుకార్డు వెంటనే మంజూరు చేయించుకోవాలన్నారు.

కొత్తపల్లి రోడ్డుకు నిధులు మంజూరు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల నుంచి విజయపూరిసౌత్ వయా కొత్తపల్లి, కొప్పు నూరు, చింతల తండా గ్రామాలను కలుపుతూ పోయే ప్రధాన రహదారి విస్తరణకు పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ నిధుల మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తపల్లి జంక్షన్ నుంచి విజయపూరి సౌత్ వరకు దాదాపు 11 కిలో మీటర్లకు పైగా ఉండే ఈ రోడ్డుకు రూ. 5 కోట్ల నిధులు కేటాయించింది కూటమి ప్రభుత్వం. దీనిపై కొత్తపల్లి మీదుగా వెళ్లే పలు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మా సమస్యలు పరిష్కరించండి

సిపిఎం బృందానికి ఎస్సీ కాలనీ ప్రజల వినతి




కాలనీలో పర్యటిస్తున్న సిపిఎం బృందం, సిపిఎం నాయకులకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ కాలనీ ప్రజలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఇళ్ల స్థలాలు, స్థానిక సమస్యల పరిష్కారానికై సిపిఎం బృందం ఆత్మకూరు దళితవాడలో బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా దళితవాడ ప్రజలు అనేక సమస్యలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. 30 సంవత్సరాల నుంచి అద్దెలు కట్టుకోలేక ఒకే ఇంటిలో మూడేసి కుటుంబాలతో జీవితాలను కొనసాగిస్తున్నామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఇళ్ల స్థలాలు ఇస్తాం అంటున్నారేగానీ ఇప్పటివరకు ఇచ్చిన దాఖలాలు లేవని సిపిఎం నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. కమ్యూనిస్టుల భూ పోరాట సందర్భంగా కొంతమందికి ఇళ్లు వేసుకొని నివసిస్తున్నామని, ముఖ్యంగా దళితవాడలో డ్రైనేజీలు అధ్వానంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మకూరు గ్రామంలోని దళితవాడ కొత్త దళితవాడ కొత్త ఇల్లుల ప్రాంతంలో డ్రెయినేజీలు చాలా అధ్వానంగా ఉన్నాయని, ఎక్కడ మురుగు అక్కడ నిలిచిపోయాయి దుర్వాసన వెదజల్లుతూ దోమలు వృద్ధి చెంది విష జ్వరాలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, చిన్నపాటి వర్షానికి వరదనీళ్లు పోయే మార్గం లేక ఇళ్ళముందే నిలిచి పాచిపట్టి పెద్దవాళ్లు పిల్లలు జారి పడుకున్నారని, ఈ సమస్యల మీద సచివాలయంలో అడిగితే కార్పొరేషన్ వద్దకు వెళ్లి చెప్పుకోమంటున్నారని వాపోయారు. అనేకసార్లు ఈ సమస్యను కూటమి నాయకుల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించటం లేదని, మీరైనా వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు మాట్లాడుతూ మేము అధికారానికి వస్తే దళిత కాలనీలను అభివృద్ధి చేసి దళితుల ఉద్ధరణకు పాటు పడతామని చెప్పిన కూటమి నాయకులు ఒకసారి దళితవాడల్లో పర్యటించి పరిశీలించాలని కోరారు. గతంలో ఆత్మకూరు గ్రామంలో మున్సిపల్ కమిషనర్ గ్రామ పర్యటనకు వచ్చిన సందర్భంగా మెయిన్ బజార్లో తిరిగి వెళ్లిపోయారని, దళిత కాలనీలను పర్యటించడానికి కానీ సమస్యలను తెలుసుకోవడానికి గాని రాలేదు ఇదేమని, ప్రశ్నించిన కెవిపిఎస్ నాయకుడి మీదకి కూటమి నాయకులు హేళనగా దౌర్జన్యపూరితంగా మీదకు వచ్చారు. ఇదేనా దళిత ఉద్ధరణ ఇప్పటికైనా కూటమి నాయకులు అధికారులు దళితవాడలను పర్యటించి ఆ ప్రాంత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి గడ్డం అజయ్ కుమార్, చింతల చెరువు జాను, పులివర్తి ప్రసాదు, కాండ్రు ఆంజనేయులు గడ్డం ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఇప్పుడైనా రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వండి



అర్జీలు చూపుతున్న మహిళలు

ప్రజాశక్తి- తాడేపల్లి

11 ఏళ్లుగా పాలక పార్టీలు తమకు ఇస్తానన్న రెండు సెంట్లు ఇంటి స్థలం ఇప్పటిదాకా ఇవ్వలేదని, ఇప్పుడైనా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి తమ చిత్త శుద్ధి నిరూపించుకోవాలని సీతానగరం పుష్కర కాలనీ బాధితులు బుధవారం సిపిఎం నాయకులు ముందు వాపోయారు. ఈనెల 17వ తేదీన ఎంటిఎంసీ కార్యాలయం ముందు అర్హులైన వారందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ సిపిఎం నాయకులు పేదలకు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బూరగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రెండు సెంట్లు ఇల్లు స్థలం పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతానగరం సిపిఎం కార్యదర్శి కట్ట మేరీ స్థానికులు పాల్గొన్నారు.

మాటలు ఘనం.. చేతలు శూన్యం

జీతాల చెల్లింపులో తీవ్ర జాప్యంపై రాజధాని పారిశుధ్య కార్మికుల ఆందోళన



నినాదాలు చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - తుళ్లూరు

'పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.. వారే నిజమైన కర్మయోగులంటూ దేశ ప్రధాని మోడీ పొగడ్తలు కురిపించారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ కూడా అదే పనిచేశారు. పారిశుధ్య కార్మికుల గురించి పాలకుల మాటలు ఘనంగా ఉంటున్నాయి. కానీ చేతల్లో చూపడంలేదని..' రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి ఎద్దేవా చేశారు. సాక్షాత్తు రాజధాని అమరావతిలో పారిశుధ్య కార్మికులకు సక్రమంగా జీతాలు అందని పరిస్థితి నెలకొందని, నెలల తరబడి జీతాలు పెండింగ్ పెట్టడం ప్రభుత్వానికి, సిఆర్‌డిఎ అధికారులకు అలవాటుగా మారిందని మండిపడ్డారు. రెండు నెలల పెండింగ్ జీతాన్ని వెంటనే చెల్లించాలని, జీతాలు పెంచాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాజధానిలోని మందడం, వెలగపూడిలో కార్మికులు పని విరామ సమయంలో నిరసన తెలిపారు. నిరసనలలో రవి పాల్గని మాట్లాడుతూ రాజధాని పారిశుధ్య కార్మికుల రెండు నెలల పెండింగ్ జీతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు రూ 21 వేలకు పెంచాలన్నారు. రాష్ట్రంలో పారిశుధ్య కార్మికులకు 21వేలు ఇస్తుంటే రాజధానిలో మాత్రం కేవలం 12వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెల జీతాలు చెల్లించకుండా ఏజెన్సీ, సిఆర్‌డిఎ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. జీతాలు రాకపోవడంతో కార్మికులు దసరా పండుగ కూడా జరుపుకోలేక పోయారని అన్నారు. నెలల తరబడి జీతాలు రాకపోవడంతో డ్వాక్రా రుణాలు, టిడ్కో ఇళ్లకు కిస్తీలు కట్టలేక పోతున్నారని, అధికారులకు కార్మికుల వెతలు కానరావడం లేదా.. అని రవి ప్రశ్నించారు. జీతాలు సక్రమంగా రాక, అరకొర జీతం చాలక సగానికి సగం మంది కార్మికులు విధులు మానేసి ఇళ్లల్లో పాచి పనులకు వెళుతున్నారని రవి చెప్పారు. దీంతో ఉన్నవారిపై పని భారం పెరుగుతోందని విమర్శించారు. రక్షణ పరికరాలు కూడా లేక కార్మికులు అనారోగ్యాల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.చెత్తా చెదారం, ఇతర వ్యర్థాలను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజారోగ్యాన్ని పరిరక్షించే కార్మికులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలన్నారు. కార్మికుల సమస్యల పట్ల స్పందించకుండా అధికారులు నిర్లక్ష్య వైఖరి అనుసరిస్తే మరో దశ పోరాటానికి రాజధాని పారిశుధ్య కార్మికులు సిద్ధమవుతారని రవి హెచ్చరించారు. నిరసన కార్యక్రమాలలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం అధ్యక్షులు సిహెచ్.సుశీల, పి.రత్నకుమారి, టి.మాలతి, డి.లక్ష్మణరావు, గడ్డం ప్రేమమ్మ, మార్తమ్మ, అరుణ, ఆనందకుమారి, వై.జ్యోతి, శౌరమ్మ, కె.విజయ కుమారి పాల్గొన్నారు.

ముంపు నుండి పొలాలను కాపాడండి : సిపిఎం



ముంపుకు గురైన పొలాలు పరిశీలిస్తున్న సిపిఎం తాడేపల్లి మండల నాయకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ముంపునకు గురవుతున్న పంట పొలాలను కాపాడి, రైతులను నష్టాల ఊబిలో పడకుండా నివారణ చర్యలు చేపట్టి అన్నదాతలను ఆదుకోవాలని సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. బుధవారం ఎంటిఎంసీ పరిధిలోని మెల్లెంపూడి గ్రామంలో సిపిఎం తాడేపల్లి మండల నాయకులు అధిక వర్షాలకు ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రెండు నెలలుగా అనేక దఫాలుగా భారీ వర్షాలు కురవడంతో మండలంలోని కుంచనపల్లి, గుండి మెడ, కొలనుకొండ, వడ్డేశ్వరం, మెల్లంపూడి తదితర గ్రామాలలో పంట కాలవ పూడుకు పోయిన దెబ్బతిన్నాయన్నారు. రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. పూడుకు పోయిన పంట కాలువలను శుభ్రం చేయించడంలో డ్రెయినేజీ బోర్డు నిర్లక్ష్యం వ్యవహరించడంతో పొలాల ముంపునకు గురయ్యాయని తెలిపారు. 30 సంవత్సరాల కిందట 1996లో అప్పటి సిపిఎం మంగళగిరి శాసనసభ్యులు నిమ్మగడ్డ రామ్మోహన్‌రావు హయాంలో జరిగిన పంట కాలువ పూడికతీత తర్వాత ఇప్పటివరకు డ్రెయినేజీ కాలువను పట్టించుకునే నాథుడే లేడని ఆయన విమర్శించారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ మాట్లాడుతూ రైతుల పంట పొలాలు నీట మునుగుతున్న అధికారులు స్పందన కరువైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, డ్రైనేజీ బోర్డు చొరవ చూపి, ఈ ప్రాంతంలో ఉన్న పంట పొలాల కాలువను సర్వే చేయించి, పూడిక తీయించాలని డిమాడ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం మెల్లంపూడి గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, రైతులు గుదిబండ రమేష్ రెడ్డి, ఎ.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెంగయ్య

పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం పని గంటలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎంటిఎంసి కమిటీ సమావేశం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో జరిగింది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు జరగడంలేదని అన్నారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయడం లేదన్నారు. ఈనెల 11వ తేదీన మంగళగిరిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎంటిఎంసి మహాసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.రవి, బి.వెంకటేశ్వర్లు, తాడేపల్లి రూరల్ మండలం సిఐటి నాయకులు పి.కృష్ణ, మంగళగిరి పట్టణ ఫెడరేషన్ అధ్యక్షురాలు కె.వెంకటేశ్వరమ్మ, వై.శివ నాగేశ్వరావు, మంగళగిరి రూరల్ నాయకురాలు పార్వతి, తాడేపల్లి రూరల్ నాయకులు డేవిడ్ పాల్గొన్నారు.

నేటి నుండి అమరావతికి బస్ సర్వీసులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నుండి అమరావతికి గురువారం నుండి రెండు బస్ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్.పిచ్చియ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో మంగళగిరి నుండి అమరావతికి మూడు సర్వీస్ ఆర్టీసీ బస్సులు నడిచేవి. 2019 సంవత్సరం నుండి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, దీంతో బస్సులను నిలిపివేసినట్లు తెలిపారు. ఇటీవల ఆ ప్రాంత ప్రజలు అమరావతికి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని డిపో మేనేజర్‌కు వినతి పత్రాలు అందజేశారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు మంగళగిరి నుండి ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు, అమరావతి నుండి మంగళగిరి కి ఉదయం 6 గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు సర్వీసులు నడుస్తాయని డిపో మేనేజర్ తెలిపారు.

నిబంధనలకు లోబడే బదిలీలు : డిఇఒ

ప్రజాశక్తి - గుంటూరు

నిబంధనలకు లోబడే ఉపాధ్యాయ బదిలీలు జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాశక్తి పత్రికలో ఈనెల 7న అక్రమ బదిలీలు అనే అంశంపై ప్రచురితమైన వార్తపై ఆమె స్పందించారు. 2025 ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి వెలువడిన యాక్ట్ 9 ఆఫ్ 2025లో పరిపాలనా కారణాలు గానీ, ప్రజాప్రయోజనార్థం ఏ ఉపాధ్యాయుడినైనా, ఎక్కడికైనా బదిలీ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు.



వేడుకల్లో పాల్గొన్న స్థానికులు

ఘనంగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డే

ప్రజాశక్తి - పొన్నూరు

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డే వేడుకలు పొన్నూరులో బుధవారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మార్గ్ ఉన్న ఎక్స్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎయిర్ మార్షల్ సుభాని, మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేశ్‌బాబు పాల్గొన్నారు. దేశ రక్షణలో సైనికుల త్యాగాలను మరువజాలమన్నారు. అనంతరం మాజీ సైనికులు పట్టణంలో బైక్ ర్యాలీ చేశారు.



అవార్డు అందుకుంటున్న యనమల సుందర్

సుందర్‌కు జాతీయ స్థాయి అవార్డు

ప్రజాశక్తి -నరసరావుపేట

ఐక్యరాజ్యసమితి యుఎన్ఈఎస్ సిఓ పిలుపుమేరకు ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ టీచర్స్ డే-2025 సందర్భంగా ఇండియన్ క్రిస్టియన్ స్కూల్‌లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న యనమల సుందర్ నేషనల్ బెస్ట్ టీచర్ అవార్డుకి ఎంపికయ్యారు. ఈనెల 7వ తేదీన హైదరాబాదు రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో అవార్డును తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ శంకర్ లుక్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ పాల్గొన్నారు. సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తూ 2013లో నేషనల్ అవార్డు పొందిన సుందర్‌కు అవార్డు రావడం సంతోషకరమని ఏఐసిఎఫ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ జాతీయ అధ్యక్షులు గద్దె పాటి విజయ్‌రాజు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ బొంత విజయ్‌కుమారి, బొంత భరత భూషణ్ సుందర్‌ను అభినందించారు.



మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి దేవదాసు

నల్లబర్లీ పొగాకును సాగు చేయొద్దు

ప్రజాశక్తి - నకరికల్లు

రాష్ట్ర ప్రభుత్వం సాగును నిషేధించిన నల్లబర్లీ పొగాకు పంటపై చాగల్లు గ్రామంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 740 ప్రకారం నల్లబర్లీ పొగాకు సాగును నిషేధించారని, మండల స్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. చైర్మన్‌గా తహశీల్దార్, కన్వీనర్‌గా మండల వ్యవసాయా అధికారి, ఎస్ఐ, మెడికల్ ఆఫీసర్, అభ్యుదయ రైతు సభ్యులుగా కమిటీలో ఉంటారని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించి పొగాకు సాగు చేస్తే వాటిని గుర్తించి నాశనం చేసే అధికారం టాస్క్‌ఫోర్స్ కమిటీ ఉందన్నారు. తెల్లబర్లీ పొగాకు సాగు చేసే రైతులు తప్పకుండా కంపెనీలతో ముందుగా ఒప్పందం చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం ఎటువంటి బాధ్యత వహించదని తెలిపారు. తహశీల్దార్ కే.పుల్లారావు, డిప్యూటీ తహశీల్దార్, టి.కొండారెడ్డి, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ సిద్దయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు, అభ్యుదయ రైతుచల్ల శ్రీనివాసరావు, ఎంపీ ఓ.జే.వెంకయ్య, రైతులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సత్తెనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సుగాలి) పాఠశాల లో మంగళవారం మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సాలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు మానసిక, ఆరోగ్య ప్రాముఖ్యత, సానుకూల ఆలోచన విధానం, రోజువారీ జీవితంలో యోగా, ప్రాణాయామం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు స్వయంగా పాల్గొని యోగాఆసనాలు, శ్వాస వ్యాయామాలు, ప్రాణాయామ పద్ధతులు సాధన చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.లతా ప్రియదర్శిని మాట్లాడుతూ యోగా, ప్రాణాయామం విద్యార్థుల మనసు ను ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడిని తగ్గించి, మంచి ఆలోచనల దిశగా నడిపిస్తుందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల కౌన్సిలర్ ఎం.డి. యూసుఫ్ షరీఫ్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు హమాలీల సమస్యలను పరిష్కరించండి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మార్కెట్ యార్డు హమాలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమా మహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సత్తెనపల్లి మార్కెట్ యార్డును సందర్శించి ముఠా కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దెబ్బతీసే విధానాలు తీసు కొస్తున్నాయనీ, వ్యవసాయ మార్కెట్ యార్డులు మూత పడే అవకాశం ఉందని అన్నారు. దీనివలన హమాలీలు తమ ఉపాధిని కోల్పోనున్నారని ఆందోళన తెలియజేశారు. కేరళ రాష్ట్రంలో 18 రకాల నిత్యావసర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్నారని, వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేసే హమాలీలకు నిత్యం పని దొరుకుతోందని అన్నారు. మన రాష్ట్రంలోనూ కేరళ రాష్ట్రంలో లాగానే 18 రకాల నిత్యావసర వస్తువులను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు హమాలీలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసే విధంగా కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు చేస్తున్న ఆలోచనలను వెనక్కి తీసుకోవాలనీ, రేషన్‌కి



మాట్లాడుతున్న ఉమా మహేశ్వరరావు, 'సిటు' నాయకులు

బదులుగా నగదు వేయటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. హమాలీలూ తమ ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని నిర్ణయించుకుంటే హమాలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాన్ని చూపించాలి లేదా ఒక్కొక్క కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కన్వీనర్ జే రాజ్ కుమార్, సిఐటియు నాయకులు ఎం హరిపోతురాజు, షేక్ మస్తాన్ వలీ, మార్కెట్ యార్డు హమాలీలు చింతపల్లి రమేష్, ప్రభుదాస్, డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఆశావర్కర్ల వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి



అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యురాలికి వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు సత్తెనపల్లి పట్టణ కన్వీనర్ రాజకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక కాకతీయ కళ్యాణ మండపం సమీపంలోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులకు ఆశా వర్కర్లతో కలిసి వినతిపత్రం అందజేశారు. రాజకుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని అన్నారు. పనిభారం రోజురోజుకి ఎక్కువవుతోందని అన్నారు. సిఐటియు యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అన్ని పీహెచ్సీ లలో యుపిహెచ్‌సిలలో ఆశావర్కర్స్‌కు కనీస వేతనాలు చెల్లించాలి, అన్ని రకాల సెలవులివ్వాలి, దహన సంస్కా రాల ఖర్చుకు రూ.20వేలు చెల్లించాలి, 5జి మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇవ్వాలి, నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలి, పిహెచ్‌సికి వెళ్లిన ప్రతి సందర్భంలో టిఏ, డిఏ ఇవ్వాలి, పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశాల నియామకం జరగాలి, నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి, రికార్డులు, అదనపు పనులు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డాక్టర్‌కి ఇచ్చామని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరా మని అన్నారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు శ్రీదేవి, ప్రియాంక, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రజలు తిరస్కరించినా మారని తీరు : టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :విశాఖపట్నంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఉద్దేశ్యంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విశాఖ పర్యటన చేస్తున్నారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. టిడిపి జిల్లా కార్యా లయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కొమ్మాలపాటి మాట్లాడుతూ ప్రజల సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అస లు ఉద్దేశ్యమని విమర్శించారు. వైద్య కళాశాలలపై వైసిపి విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిపిపి విధానం, ప్రైవేటీ కరణ మధ్య తేడా తెలియకే విష ప్రచారం చేస్తున్నార న్నారు. వైసిపి హయాంలో ఒక్క ప్రాజెక్టు కూడా



విశాఖకు తీసుకు రాలేదని గుర్తు చేశారు. రాష్ట్ర గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ విశాఖ ను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయడాన్ని మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఓర్వలేక చిచ్చు రేపాలనే కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ పాల్గొన్నారు.

యువత మత్తుకు అలవాటు పడొద్దు

నాదెండ్ల ఎస్సై జి.పుల్లారావు

ప్రజాశక్తి - నాదెండ్ల

యువత ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవా లని నాదెండ్ల ఎస్సై జి.పుల్లారావు అన్నారు. నాదెండ్ల పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో బుధవారం గణపవరం హైస్కూల్‌లో విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ, విద్యార్థి దశలో సరైనమార్గంలో పయనించాలన్నారు. మద్యం, గంజాయి, వైట్‌నర్ సొల్యూషన్ వంటి రసాయనాలతో కూడిన పదార్థాలను సేవించడం వలన కలిగే ఆరోగ్య, మానసిక, సామాజిక నష్టాలను వివరించారు. ఇవి జీవితాలను ఎలా నాశనం చేస్తాయో, కుటుంబాలకు ఎలాంటి దుష్ఫలితాలు కలుగుతాయో ఉదాహరణలతో తెలియజేశారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు విక్రయించినా, రవాణా చేసినా లేదా వాటిని



విద్యార్థులకు వగాహన కల్పిస్తున్న ఎస్ఐ పుల్లారావు

సేవించడానికి ప్రేరేపించినా వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మత్తు పదార్థాల గురించి ఎలాంటి సమాచారం తెలిసినా, భయం లేకుండా పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు కాల్ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాదెండ్ల పోలీసులు చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అభినందించారు.



క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంఈఓ నాగరత్నమ్మ

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని లింగారావుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థుల క్రీడాభివృద్ధిని ప్రోత్సహించేందుకు అసిస్ట, ఐటీసీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. పాఠశాల విద్యార్థులకు అవసరమైన వివిధ రకాల స్పోర్ట్స్ మెటీరియల్‌ను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి ఎంఈఓ నాగరత్నం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అసిస్ట సంస్థ అసోసియేటెడ్ డైరెక్టర్ జె.కృష్ణ హరీష్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. స్కూల్ కమిటీ చైర్మన్, అసిస్ట కోఆర్డినేటర్లు రత్నకుమార్, వెంకయ్య, శ్రీనివాస్, హైస్కూల్ సిబ్బందితో పాటు విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు పాల్గొన్నారు.



వరి సాగును పరిశీలిస్తున్న అమలకుమారి

ప్రకృతి వ్యవసాయ వరి సాగు పరిశీలన

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రం ఈపూరు గ్రామంలోని రైతు దార ప్రకాష్ రావు ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన వరి పంటను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి బుధవారం సందర్శించారు. వరిలో అంతర పంటలుగా సాగు చేసిన ఆకుకూరలు, దుంప జాతి మొక్కలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ అంతర పంటల ద్వారా రైతులు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఈ విధానంలో భూమికి స్థూల, సూక్ష్మ పోషకాలు అందుతాయన్నారు. పంటను తెగుళ్ళ బారి నుండి కాపాడుకోవచ్చన్నారు. ప్రకతి వ్యవసాయ విధానంతో పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రంలో రైతులకు భూసార పరీక్ష విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ ఆర్.రామారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు కష్టారెడ్డి, జిల్లా ప్రకృతి వ్యవసాయ శిక్షకులు సైదయ్య, మాస్టర్ ట్రైనర్స్ తిరుపతిరావు, భాస్కరరావు,శివలక్ష్మి, ఆంజనేయులు పాల్గొన్నారు.



బోనస్ పంపిణీ చేస్తున్న జోనల్ మేనేజర్ నరేంద్రబాబు

పాడి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాల ఉత్పత్తి దారుల సంక్షేమమే లక్ష్యంగా సంగం డైరీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని నరసరావుపేట జోనల్ మేనేజర్ కె.నరేంద్ర బాబు అన్నారు. రొంపిచర్ల మండలం వడ్లమూడివారిపాలెం గ్రామంలో బుధవారం పాల ఉత్పత్తిదారులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బోనస్ పంపిణీ చేశారు. నరేంద్ర బాబు రైతులకు అందించే సంక్షేమ పథకాల గురించి వివరించారు.మార్కెట్ ధర కంటే తక్కువగా రాయితీపై పోషక విలువల దాణా కాల్షియం, మినరల్ మిక్చర్, పశుసంపద, పాల దిగుబడి పెంపు కోసం 90 శాతం లేగ దూడల కోసం మంచి మేలు జాతిముర్రా వీర్యం (సేమన్)ను ఉత్పత్తి దారుల పశువులకు అందించడం, ఉచితంగా నట్టల నివారణ, డివార్మింగ్ మందులను, అత్యవసర సంచార పశు వైద్య సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఎన్.వి. కిరణ్, సిహెచ్. కష్టారెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు వడ్లమూడి శివరామయ్య పాల్గొన్నారు.

కార్మికులపై పని గంటల భారాన్ని విరమించుకోవాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను తుంగలో తొక్కుతూ 10 నుండి 13 గంటల వరకు పెంచడం అన్యాయమని సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మెల్లంపూడి గ్రామ పారిశుద్ధ్య కార్మికులతో బుధవారం మచ్చుర్ పాయింట్ వద్ద సిఐటియు నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన అదనపు పని గంటల భారాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. 130 సంవత్సరాల కిందట కార్మికులు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని పెద్ద ఎత్తున పోరాటం



పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు పల్లె కృష్ణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి

చేసి సాధించుకున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికుల పొట్ట కొట్టే విధంగా, కార్మిక చట్టాలను కాలరాస్తూ, నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావటం దుర్మార్గమన్నారు. యాజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తున్న నరేంద్ర మోడీ విధానాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేందుకు పూనుకోవటం దుర్మార్గమన్నారు. అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం కార్మికులపై పని గంటల భారాన్ని పెంచుతూ తీర్మానం చేయడం అన్యాయం అన్నారు. రాత్రి వేళల్లో మహిళా కార్మికులు అదనపు గంటలు పని ఎలా చేస్తారని నాయకులు విమర్శించారు. ఒకవైపున మహిళలపై పని భద్రత లేకుండా అత్యాచారాలు జరుగు తుంటే 10 గంటల పని ఏ విధంగా చేస్తార న్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా పని గంటల భారాన్ని పెంచటం సరైన పద్ధతి కాదని అన్నారు. కార్మికుల శ్రమను దోచుకు నేందుకు చట్టాలు చేయడం అన్ని వర్గాల కార్మికులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. తక్షణమే కార్మికులపై పని గంటల బారాలను పెంచకుండా ఉపసంహరిం చుకో వాలని సిఐటియు డిమాండ్ చేస్తుంద న్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల గ్రామ అధ్యక్షులుగా షేక్ నాగుల్ మీరా, కార్యదర్శిగా ఈదుల మోడీ సతీష్, కోశాధికారిగా దుర్గ భవాని ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కంచర్ల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

309వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఏసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు బుధవారం నాటికి 309వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సిపిఎం నాయకులు బురగావెంకటేశ్వర్లు ప్రారంభించారు. దీక్షల్లో ఈ శరమ్మా, వై.రమాదేవి, వి.రిబ్కా, కె.ఏడుకొండలు, కె.అంకమ్మ కూర్చున్నారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, వై.సుబ్బారావు, పిచ్చయ్య, షేక్ సుభాని, ఆశీర్వాదం, డి.నాగేశ్వరావు, సువర్ణ కుమారి, తుపాకుల నాగేశ్వరావు, దుర్గాభవాని, డి.రమణమ్మ, బి.అంకయ్య, హగ్గయ్య పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దొంతిరెడ్డి వెంకటరెడ్డి

కార్మిక వర్గం కోసం పనిచేసిన కటికల పౌలు

ప్రజాశక్తి - తాడేపల్లి

కార్మిక వర్గం కోసం, సిఐటియు జెండా అండతో తుది దాక నిస్వార్థంగా పనిచేసిన కటికల పౌలు ఆదర్శనీయు డని సిపిఎం సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి కొనియాడారు. సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకుడు కటికల పౌలు వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యలతో పాటు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి కొనసాగించాలని చెప్పారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమతో కలిసి అనేక కార్మిక ఉద్యమాల్లో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసు కున్నారు. ముందుగా పౌలు చిత్రపటం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాఖ కార్యదర్శి దర్శన విజయబాబు, కోట బాబురావు, వెంపాటి సామెల్, గోపమ్మ, ఫిరోజ్, లక్ష్మయ్య, దేవకుమార్ పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0పై పిఎఎస్ కళాశాలలో అవగాహన

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) 2.0 రిఫార్మ్స్‌పై విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కామర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులకు జీఎస్టీలోని వివిధ స్లాబ్‌లు, 2.0 రిఫార్మ్స్ వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు జీఎస్టీపై ఉపన్యాసం, వ్యాసరచన మరియు చిత్రలేఖనం పై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మెరిట్ సర్టిఫికెట్‌లు, బహుమతులు అందజేశారు. ఉపన్యాసం పోటీల్లో సీనియర్ సి.ఈ.సి చదువుతున్న జె.సింధు ప్రియా ప్రథమ స్థానంలో నిలవగా, టి.కృపా అమృత ద్వితీయ స్థానంలో నిలిచారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బిఎస్సిలో సి.హెచ్ లక్ష్మీ ప్రణతి ప్రథమ స్థానంలోనూ, జూనియర్ సిఈసిలో నాగ శ్రీరామ్ ద్వితీయ స్థానంలోనూ, సీనియర్ సిఈసిలో జి.అమ్ములు తృతీయ



గెలుపొందిన విద్యార్థులతో అధ్యాపకులు

స్థానంలో నిలిచారు. చిత్రలేఖనం పోటీలలో సీనియర్ ఎం.పి.సి.లో పి.వైష్ణవి ప్రథమ స్థానంలో, ప్రథమ బి.ఎస్సి.లో వాసిమళ్ల రాజి, ప్రథమ బి-కాంలో జి.యశస్విని తతీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వీర రాఘవయ్య, వైస్ ప్రిన్సిపాల్ కె.ప్రతాప్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ డా పాతూరి శ్రీనివాస్, అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేత



ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - తాడేపల్లి

తనతల్లి ఝాన్సీ జ్ఞాపకార్థం బ్రహ్మానందపురం మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముజార్ బురాన్ బుధవారం కె.సి.వర్క్స్ హైస్కూల్ విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజ సేవలో తన తల్లిని జ్ఞాపకం చేసుకుంటూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నులకపేట ఉర్దూ యుపి స్కూల్ ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ అబ్దుల్ షాజీర్, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముజార్ బురాన్ మరియు ఉపాధ్యాయులు పాల్గన్నారు. స్థానికులు, విద్యావేత్తలు ముజార్ బురాన్ స్ఫూర్తిదాయకమైన సేవను ప్రశంసించారు.

బడ్డీకొట్టు, టిఫిన్, తోపుడు బళ్లు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి, తాడేపల్లి పట్టణాలకు చెందిన పలువురికి టిఫిన్, తోపుడు బళ్లు, బడ్డీకొట్టును బుధవారం నాయకుల చేతుల మీదుగా అందజేశారు. మంగళగిరి 16వ వార్డుకు చెందిన చింతకింది జయలక్ష్మి, మంగళగిరి 24వ వార్డుకు చెందిన షేక్ దవాల్బికి టిఫిన్ బళ్లు, మంగళగిరి 3వ వార్డుకు చెందిన పేరం వరకుమారికి తోపుడు బండి అందజేశారు. అలాగే తాడేపల్లి 7వ వార్డుకు చెందిన దొంత ఉమామహేశ్వరికి బడ్డీ కొట్టు, డోలాస్ నగర్‌కు చెందిన గొర్లపాటి సుబ్బమ్మకు తోపుడు బండి అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తాడేపల్లి 7వ వార్డు అధ్యక్షులు కుందుర్తి కోటేశ్వరరావు, తాడేపల్లి 9వ వార్డు అధ్యక్షులు బి.కుమార్, నాయకులు సుధాకర్, వంగర హనుమాన్, పేరం ఏడుకొండలు, యుద్ధం అప్పారావు, గంజి చంద్రశేఖర్, బిట్రా శ్రీనివాసరావు, నీలం రాము, పి.ఉమా, అవ్వారు మహేష్, పంచాల సూర్యప్రకాష్, కంచర్ల ప్రసాద్, మన్యం రవి, సువర్ణరాజు, అక్కల చెన్నయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఖుద్దూస్

టిడిపిపై బురద చల్లడం మానుకోవాలి

ప్రజాశక్తి - తెనాలిరూరల్

కల్తీ మద్యం కేసులో తెనాలి వైసిపి పాత్ర ఉందనడానికి నిదర్శనం కొడాలి శ్రీనివాసరావు ఉదంతమని, టిడిపిపై బురద చల్లడం మానుకోవాలని తెనాలి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో కల్తీ మద్యం తాగి ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని తెలుసుకుని మాట్లాడాలని మాజీ ముఖ్యమంత్రికి హితవు పలికారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమ దందాలు, పాపాలను వదిలేసి టిడిపి పాలకులపై బురద చల్లడం సమంజసం కాదన్నారు. కల్తీ మద్యం కేసులో సాక్షాత్తు తెనాలి మాజీ ఎమ్మెల్యే అనుచరుడు పాత్ర ఉండటం సిగ్గుచేటన్నారు. జొన్నాదుల మహేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఫజల్ ఖాన్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ ఆంజనేయులు, మల్లవరపు విజయ్, వసంతం అశోక వర్ధన్, కుదరవల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా అవకతవకలపై సంతకాల సేకరణ

ప్రజాశక్తి - మంగళగిరి

ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టినట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంటూరు జిల్లా పరిశీలకులు శ్రీపతి ప్రకాశం అన్నారు. బుధవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాశం మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తూ పరిపాలన చేస్తుందని విమర్శించారు. ప్రజల ఓట్లను దోచుకొని మూడోసారి గద్దెనెక్కిందని అన్నారు. ఓటర్ల జాబితాలో అనేక ఆవు కథలకు పాల్పడి, లేనివాట్లను ఉన్నట్లుగా చూపించి, ఉన్న ఓట్లను తొలగించి బిజెపి ఓట్ చోరీకి పాల్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత న్యాయ స్థానంలో ఉన్న వ్యక్తిని దళిత సిజేఐ అని సంబోధించడం



సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

దారుణమైన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి షేక్ సలీం, నాయకులు ఆర్.హనుమంతరావు, ఎం.కృష్ణ, కె.జీవన్‌సాగర్, షేక్ మున్ని, ఆర్.పూర్ణచంద్రరావు, బి.సమర్పణ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం రోడ్డు మీదగా, గాలిగోపురం మెయిన్ బజార్లో సంతకాలను సేకరించారు.



తయారీ విధానాన్ని వివరిస్తున్న సురేందర్ రెడ్డి

సేంద్రీయ వ్యవసాయానికి పంచగవ్య ఎరువు వాడకం ఎంతో మేలు

ప్రజాశక్తి - తాడేపల్లి

సేంద్రీయ వ్యవసాయానికి పంచగవ్య ఎరువు వాడటం ఎంతో మేలని సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ చెప్పారు. బుధవారం పెనుమాకలోని భీమవరపు సురేందర్ రెడ్డి తయారు చేస్తున్న సేంద్రీయ ఎరువుల తయారీ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. సేంద్రీయ ఎరువులు వాడటం వల్ల రైతులకు మంచి దిగుబడులతోపాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. పంచగవ్య వాడటం వల్ల నేల సారం పెంచి రైతు సోదరులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. విజటర్స్ పుస్తకంలో నారాయణ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఎరువు తయారీదారి భీమవరపు సురేందర్ రెడ్డి తమారీ పటద్ధతిని వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్‌రెడ్డి, పెను మాక సొసైటీ ప్రెసిడెంట్ కళ్లం గోవిందరెడ్డి పాల్గొన్నారు.



నోటీసులు అందజేస్తున్న సిఐలు

పిన్నెల్లి సోదరులకు నోటీసులు

ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం గుండ్లపాడు జంట హత్యల కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అయన సోదరుడు వెంకటరామిరెడ్డికి మాచర్ల అర్బన్, రూరల్ సీఐలు ప్రభాకర్‌రావు, నఫీజ్‌బాషలు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం నోటీసులు అందజేశారు. ఈనెల 10న విచారణకు రావాల్సిందిగా నోటీసులో పేర్కొన్నారు. ఇదే కేసుపై గతనెలలో పిన్నెల్లి సోదరులను పోలీసులు విచారణ చేశారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్

చలపతి ఫార్మసీలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజీలో దివీస్ లేబొరేటరీస్ బుధవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. దివీస్ లేబొరేటరీస్ హెచ్‌ఆర్ మేనేజర్ కె.రామకృష్ణ ఇంటర్వ్యూలు నిర్వహించారు. పరిశ్రమలో ఉన్న అవకాశాలు, విద్యార్థుల కెరీర్ అభివఅద్ధికి అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు.రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, వ్యక్తిగత ఇంటర్వ్యూ దశల్లో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యాలను అంచనా వేశారు. ఎంపికైన విద్యార్థులకు హైదరాబాద్, విశాఖపట్నం, కాకినాడ యూనిట్లలో ఉద్యోగావకాశాలు లభించాయి. వార్షిక వేతనం రూ.2.4 లక్షల నుండి రూ.3.4లక్షల వరకూ నిర్ణయించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో మొత్తం 25 మంది విద్యార్థులకుగాను 9 మంది ఉద్యోగ అర్హత సాధించారని తెలిపారు.



వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నసీర్

ఆటోనగర్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి - పెదకాకాని

ఆటోనగర్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. బుధవారం ఆయన ఆటోనగర్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మరో పది రోజుల్లో రూ.50 లక్షలతో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతామన్నారు. వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో స్థానికులతో మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణల కారణంగా శానిటేషన్ పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గుర్తించామన్నారు. ఆటోనగర్ ప్రాంతంలో 30 వేల మంది పనులు చేస్తుంటారని, ఇక్కడ కచ్చా డ్రెయిన్లు, వీధి దీపాలు, వెట్ మిక్స్ రోడ్ల నిర్మాణం వెంటనే చేపడతామని వెల్లడించారు. పూర్తి స్థాయి అభివృద్ధికి సుమారు కోటి రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నామని, అయితే ప్రస్తుతం రూ.50 లక్షలతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. స్థానిక వ్యాపారులు తమ టైర్లు, ఇతర వాహనాలను రోడ్లపై ఉంచుతున్నారని, శానిటేషన్, రోడ్ల నిర్మాణం వంటి పనులకు అడ్డంకిగా ఉంటాయని చెప్పారు. వెంటనే వీటిని తీసివేస్తే అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ కమిషనర్ నరసింహారావు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ పల్నాడు జిల్లా నూతన కమిటీ



పల్నాడు జిల్లా నూతన కమిటీతో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - మాచర్ల

అరకొర వేతనాలతో ఆరోగ్యాలు పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో పల్నాడు జిల్లా యూనియన్ మూడవ మహాసభ బుధవారం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ సభకు అధ్యక్షత వహించారు. సభలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ 123 మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, సవాళ్ల మధ్య పని చేస్తున్నారని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ఏడేళ్ల క్రితం వేతనాలు పెరిగాయని మళ్లీ ఇంత వరకు పెంచలేదన్నారు. విపరీతంగా ఖర్చులు పెరిగిపోతున్నాయి, అరకొర వేతనాలతో వారు బతకడమే కష్టంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పిఅర్‌సి ఊసే లేదని, వేతనాల పెంచడం ఏమీ లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 12వ పిఆర్‌సి వస్తుందని అందరితో పాటు మాకు వేతనాలు పెరుగుతాయని మున్సిపల్ కార్మికులు ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అయన ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా వర్క్ ఔట్‌సోర్సింగ్ పేరుతో పనులు ప్రైవేటుకు అప్పగించి కార్మికులను బయటకు పంపే ఆలోచన చేస్తున్నారని, ఇది చాలా అన్యాయం అని ఉమామహేశ్వరరావు అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులతో పాటు ఎన్ఎంఆర్, బదిలీ ఉద్యోగులు, కోవిడ్ కార్మికులు, పురపాలక సంఘాలలో ఏ ప్రభుత్వ సదుపాయాలు అందకుండా అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని వారిని మున్సిపల్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వేతనాలు పెంచమంటే 2047 అని, మీ నుంచే పెట్టుబడిదారులను తయారు చేస్తానని ప్రభుత్వ మాటలు చెబుతున్నదని, అవి మా కడుపులు నింపవని మా సమస్యలు పరిష్కరించాలని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికుల దేవుళ్ళు దేవతలు అని పొగిడితే సరిపోదని సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. నవంబర్ 14, 15 తేదీల్లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ ఒంగోలులో జరగనున్నదని తెలిపారు. మహాసభ అనంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్. బండ్ల మహేష్. సిలార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమర రమణ, ఇసాక్ జీవరత్నం, బత్తుల కోటేశ్వరరావు, పెద వెంకయ్య, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పలనాడు జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పల్నాడు జిల్లా మూడో మహాసభ స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం జరిగింది. మహాసభకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వంరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహాసభ అనంతరం జిల్లా నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షురాలుగా తిరిగి చంద్రకళను ఎన్నుకోవడం జరిగింది, ప్రధాన కార్యదర్శిగా సిలార్, కోశాధికారిగా మాచర్ల పురపాలక సంఘ యూనియన్ అధ్యక్షురాలు కొమర రమణ, ఉపాధ్యక్షులుగా జీవరత్నం కోటేశ్వంరావు, సహాయ కార్యదర్శులుగా పెద్ద వెంకయ్య అల్లాబక్షులను, మరో 14 మంది జిల్లా కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు.

విశాఖలో జాతీయ మహాసభను : సిఐటియు



మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - గుంటూరు

విశాఖపట్టణంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరిగే అఖిలభారత సిఐటియు మహాసభ జయప్రదానికి కార్మిక, ఉద్యోగవర్గం సహకరించాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ పిలుపు నిచ్చారు. బుధవారం పాత గుంటూరు సిఐటియు జిల్లా కార్యాలయంలో బి.లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహాసభలలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఎంపిక చేసిన ప్రతినిధులు పాల్గొని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశిస్తారన్నారు. కార్మికవర్గంపై ప్రభుత్వాలు తీవ్రమైన దాడి చేస్తున్నాయన్నారు. కార్మిక చట్టాలు రద్దు చేసి, లేబర్ కోడ్‌లు తెచ్చారన్నారు. పనిగంటలు పెంచుతున్నారని, కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చే విధానాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయట్లేదని, జాతీయ స్థాయిలో వివిధ స్కీమ్‌లకు బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తున్నారన్నారు. షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు సవరించాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, రాజధాని నిర్మాణంలో స్థానికులకు అవకాశం ఇవ్వాలని కోరారు. సమావేశంలో సిఐటియు కార్యదర్శి వై.నేతాజీ, వర్కింగ్ ఉమెన్ కన్వీనర్ జి.రమణ, ఉపాధ్యక్షులు హుస్సేన్ వలి, దుర్గారావు, బి.ముత్యాలరావు, ఎన్.శివాజీ, ఎన్.రమేష్‌బాబు, నాయకులు గాంధీ రామ్మోహన్‌రావు, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

పిపిపి విధానాన్ని నిరసిస్తూ 19న సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 590 జీవో ద్వారా 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలనే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 19వ తేదీన విజయవాడలోని ఎమ్.బి భవన్‌లో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం స్థానిక జనచైతన్య వేదిక హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి, వైసిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు సి.హెచ్. వినోద్ కుమార్ మాట్లాడారు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులను సదస్సుకు ఆహ్వానించి, భవిష్యత్ పోరాట కార్యమాలను ప్రకటిస్తామని చెప్పారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు

తెనాలిలో సినిమా చిత్రీకరణ సందడి

గోల్డెన్ బ్యానర్ పతాకంపై చిత్ర నిర్మాణం



షూటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది, సీన్‌ను పరిశీలిస్తున్న దర్శకుడు, పెళ్లి సన్నివేశం





ప్రజాశక్తి- తెనాలిరూరల్

కళలకు కణాచి తెనాలిలో సినిమా వాతావరణం సందడి చేసింది. ప్రముఖ నటీనటులతో తెనాలిలో జరుపుకున్న సినిమా చిత్రీకరణ వీక్షించేందుకు ప్రేక్షకులు బారులు తీరారు. యువ దర్శకులు జంపన్న తొలిసారి దర్శకత్వం వహిస్తున్న చిత్రం షూటింగ్ నిర్మాత కోటేశ్వరరావు జన్మస్థలమైన తెనాలిలో నిర్వహించుకోవడం విశేషం. గగన్ బాబు, కశికా కపూర్ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న చిత్రం షఉటింగ్ తెనాలిలో పూర్తి చేసుకుంది. స్థానిక చెంచుపేట చావాస్ గ్రాండ్ కళ్యాణమండపంలో మంగళవారం రాత్రి ఓ పెళ్లి సన్నివేశాన్ని చిత్ర దర్శకులు ఎ.కె.జంపన్న చిత్రీకరించారు. చిత్ర నిర్మాత మాట్లాడుతూ గగన్ బాబు, వరుణ్ సందేశ్, సత్యం రాజేష్, సాయి రోనఖ్, సోహెల్, ఆర్ ఎక్స్ హండ్రెడ్ కరణ్, టచ్ మీ నాట్ వెబ్ సిరీస్ విలన్ అనీష్ రామ్ ఎస్, కీలక పాత్రలలో నటిస్తున్నా రన్నారు. ఆగస్ట్ నెలలో ఘనంగా ప్రారంభమైన ప్రొడక్షన్ నం.1 ఫస్ట్ షెడ్యూల్ హైదరాబాద్ లో 35 రోజులపాటు పూర్తిచేసుకుందన్నారు. ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో పృద్వీ, మణిచందన, మహేష్ విట్టా, రంగస్థలం మహేష్, నాగ మహేష్, సూర్య, కిళ్ళి క్రాంతి కుమార్ ఇతర పాత్రల్లో నటిషిస్తున్నారన్నారు. అనూప్ రూబెన్స్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి చంద్రబోస్ లిరిక్స్ అందించడం మరింత ప్రాధాన్యత సంతరించు కుందన్నారు. దర్శకులు జంపన్న మాట్లాడు తూ గోల్డెన్ ప్రొడక్షన్ బ్యానర్‌తో తెరకెక్కనున్న ఈ ఎమోషనల్ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులకు ఆసక్తి కలిగిస్తుందన్నారు. సినీ ప్రేమికులు నచ్చే, మెచ్చే సినిమాను త్వరలో ప్రేక్షకుల ముందు ఉంచబోతున్నట్లు చెప్పారు.